జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 14

సంపుటి: 58 సంచిక: 42

స్థాపితం: 1930

16-10-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి

ఎన్టీఆర్ అహం మరింత పెరిగింది- మంత్రుల గతి అధోగతి అయింది!

రెవిన్యూ మంత్రి శ్రీనివాసులురెడ్డి వ్యవహారంలో తెలుగుదేశం మంత్రులంతా గప్‌చిప్ అయిపోయారు. శ్రీనివాసులురెడ్డి కొంత ఆత్మగౌరవం వినాదంతో ముఖ్యమంత్రిపైన ధ్వజమెత్తినా, చివరకు పాదాక్రాంతుడైనట్టు తేలిపోవడంతో మంత్రులు అవాక్కు అయిపోయారు. అంతటి సీనియర్ మంత్రి,

రాజధాని రాజకీయ పరిశీలకుడు

ఎన్నో ఏళ్ళుగా రాజకీయ ఆటుపోట్లు చవిచూసిన శ్రీనివాసులురెడ్డి చివరకు ఇలా చరణదాసుడైనట్టుగా జారిపోయి మాట్లాడితే, ఇక తమగతి ఏమిటన్న సందిగ్ధంలో వీరు పడిపోయారు. అసలు ఈ వ్యవహారాన్ని మొదటే పత్రికలకు ఆయన చెప్పివుండవలసింది కాదని చెప్పిన తర్వాత, దానిని ఒక సమస్యగా వెలుగులోకి తెచ్చిన తర్వాత జారిపోకుండా, దిట్టగా కొంతకాలం నిలబడి వుండవలసిందని, ఏమాత్రం బెట్టు నిలకంలేకుండా, చివరకు లొంగిపోవడం వల్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావులో అహం ఇంకా పెరగడానికి ఆయన దోహదం చేశారని, ఆ విధంగా తమను ఇంకా చెప్పుచేతలలోకి మంత్రులు బాధపడుతున్నారు. ముఖ్యమంత్రిని బెదిరించాలని, దెబ్బతీయాలని చేసిన ప్రయత్నం చివరకు ఆత్మహత్యాసదృశంగా తన నెత్తిమీదకు తెచ్చుకోవడానికి శ్రీనివాసులురెడ్డే స్వయంగా కారకులయ్యారని. కొంచెం బెట్టుగా నిలబడి వుంటే ఇసువుకి మర్యాదగా ఈ వివాదం ముగిసివుండేదేమోనని మంత్రులు భావిస్తున్నారు. అసలు ఇట్లా ఈ వివాదాన్ని ఆయన లేవగొట్టడం ఎందుకు? ఈ విధంగా ముగించడం ఎందుకు? అన్న ప్రశ్నను మంత్రులు వేస్తున్నారు.

ఈ వివాదంలో లాభనష్టాలు, తరువు నష్టాల సంగతి రాజకీయ నాయకులకే పరిమితం కావాలి. వి కుటుంబాలకు కూడా ఈ దర్పగోలి ఈ ద్వందం ఎంతవరకు సమర్థనీయమని వారు అడుగుతున్నారు. వారి కుటుంబ గొడవలేవో చెప్పగోదంతుకుంటే, అదేదో మామూలుగా వెళ్ళిచెప్పుకోవచ్చుకాని, ముందుగా ఒక ప్రకటనచేసి, పత్రికావిలేఖరులను రప్పించుకుని మరీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళడంలో ఔచిత్యం ఏమిటన్నది కూడా మంత్రులు వేస్తున్న ప్రశ్న. ఇంత చేసినా, ఆయన ప్రయత్నం నెరవేరిందా? ఇటు నెల్లూరు జిల్లాలో గ్రామీణ క్రాంతి పథం నిధుల దుర్వినియోగంపై విజిలెన్సు డైరెక్టర్ జనరల్ చంద్రశేఖరరావు జరిపిన దర్యాప్తు ఆగలేదు. ఇటు చంద్రశేఖరరెడ్డి, గంగాధరంల సస్పెన్షన్‌కూడా వ్యవస్థ చెప్పడం కూడా జరగలేదు. చంద్రశేఖరరెడ్డిని తిరిగి పార్టీలోకి తీసుకునే ప్రయత్నం మాత్రమే సగంవరకు వచ్చి ఆగింది. మిగతావన్నీ యధాతథంగానే కొనసాగుతున్నాయి. కొంత జాప్యం జరిగితే చంద్రశేఖరరావు దర్యాప్తు అయినా ఆగుతుందేమోనని శ్రీనివాసులురెడ్డి ఆశించారట. అయితే అదేమీ ఆగిన దాఖలా లేదు. వారం రోజుల దర్యాప్తు తర్వాత చంద్రశేఖరరావు ఒక నివేదికను ముఖ్యమంత్రికి గత వారాంతంలో సమర్పించినట్లు అధికారవర్గాల భోగట్టా! అందులో శ్రీనివాసులురెడ్డి ప్రమేయం గురించి, ఆయన బంధుమిత్రుల ప్రమేయం గురించి ఏమైనా వుందేమో ఇంకా తెలియలేదు. అది ఇంకా గుట్టుగానే వుంది. ఇంత గొడవ జరిగిన తర్వాత ఇక ఇప్పట్లో శ్రీ రామా

శ్రీనివాసులురెడ్డే పాదాక్రాంతం కావడంతో పార్టీలో అసమ్మతివాదులు గప్‌చిప్ అయిపోయారు!

రావు తనపై చర్య ఏదీ తీసుకోకపోవచ్చునన్న నమ్మకంతో శ్రీనివాసులురెడ్డి వున్నారు. అయితే తను మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్న ధీమా ఆయనకు లేదు. పైగా ఎప్పుడో ఒకప్పుడు, సమయం చిక్కినప్పుడు రామారావు వదిలిపెట్టడనే అభిప్రాయం మాత్రం ఆయనలో దాగా నాటుకపోయింది. అందువల్ల దినదిన గండంగా ఈ పదవిలో సాగుతున్నానన్న నిజం ఆయనకు తెలుసు. అంతకంటే గత్యంతరం లేదనికూడా ఆయనకు తెలుసు. మంత్రి పదవిపోతే కాంగ్రెసువాళ్ళు నవ్వుతారన్న భయం ఆయన్ను ఎన్ని అవమానాలనైనా దిగమింగేటట్టు చేస్తున్నది. ప్రస్తుతానికి పదవిని కాపాడుకో గలిగినా, శ్రీనివాసులురెడ్డి ఆ ప్రయత్నంలో, పరువుప్రతిష్ఠలను, కాంగ్రెసు వ్యతిరేకిగా అన్ని వర్గాలలో ఆయనకున్న గౌరవభావాన్ని కూడా పోగొట్టుకున్నారు. అందుకే రాజకీయాలలో హత్యలుండవు. ఆత్మహత్యలు తప్ప అంటారు. ఈ నానుడి ఎన్నిసార్లు అనుకున్నా, మళ్ళీ మళ్ళీ రుజువు అవుతూనేవుంటుంది. ★

ఫత్తేఖాన్‌పేట మార్కెట్ స్థలానికి దేశం ఎర!

ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దృష్టిలో ప్రభుత్వమంటే తన స్వంత జాగీరు: ఆంధ్రదేశమంతా ఆయన ఎస్టేటు: తాను చెప్పిందే వేదం, చేసిందే శాసనం. ఎక్కడ ఏ మారుమూల ఏ ఆస్తి కంటికి నదురుగా కన్పించినా అది తన స్వంతం చేసుకోవడం ఎన్టీఆర్ తత్వం. ఆయన భూదాహం అంతింతకాదు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించలేకేనేమి ప్రైవేటు స్థలాలు ఆక్రమించుకొనగోళ్ళ ద్వారానైతేనేమి హైదరాబాదులో ఇప్పటికే కొన్ని లక్షల గజాల స్థలం తనవశం చేసుకున్నారు ఎన్టీఆర్. అయినా దాహం తీరలేదేమో-ఇప్పుడు రాష్ట్రంమీదపడ్డారు.

ప్రతి జిల్లాలో రాజకీయపార్టీల కార్యాలయ భవనాల కట్టుకోవడానికి ఎకరం మించకుండా స్థలం ఇవ్వాలని ఒక జి. ఒ. విడుదలచేశారు. అయితే ఈ జి.ఒ. జారీ అయిన సంగతి తెలుగుదేశంపార్టీకి తప్ప మరెవ్వరికీ తెలియదు. జి.ఒ. రావడమేమిటి, స్థలం మంజూరు జరగడమేమిటి, శంకుస్థాపనాదికంతుల నిర్వహించడమేమిటి.... అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి. ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలో లక్షల విలువచేసే స్థలాలను ఉత్త ఉడియంగా కొట్టేసారు. ఈస్థలాన్నింటినీ చంద్రబాబునాయుడు పేరుతో మంజూరుచేశారు. అంటే పేరు పార్టీది, ఆస్తి తమ కుటుంబానిది అన్నమాట.

ఈ భూ ఆక్రమణలో నెల్లూరు తెలుగుదేశీయులూ అత్యంత దుర్మార్గంగా

ప్రజలసొత్తును ప్రభుత్వపార్టీయే పట్టపగలు దోపిడీ చేస్తుంటే అడిగే దిక్కే లేదా నెల్లూరులో?

వ్యవహరిస్తున్నారు: ముఖ్యమంత్రి పీఠ్యర్థం నెల్లూరు జోలికే తీరని అన్యాయం చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ భవనంకోసం వీరు కోరుతున్న స్థలం ఎక్కడిదో, ఎవరిదో, ఏమిటో తెలుసా? ఫత్తేఖాన్‌పేట కూరగాయల మార్కెట్ వున్నచోటు వీరు అడుగుతున్నారు.

ఈస్థలం వివాదవసంగతి ఇటుపెట్టండి. సంవత్సరాల తరబడి ఒక మార్కెట్ నడిచే స్థలాన్ని తమ పార్టీ భవనంకోసం పెకట్టించడానికి ప్రయత్నిస్తున్నారంటే వీరిది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? నియంతల రాజ్యమా? అని అనుమానం కలుగుతుంది. బందిపోట్లుకూడా కట్టకగలు, నిట్టనిలువు దోపిడీకిసాహసించలేరు. ప్రజల సొమ్ము దోచుకుని తినడంలో మన ముఖ్యమంత్రి మాత్రం ఎంత నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారో, ఎంత బరితెగించిపోతున్నారో తెలుసుకోవడానికి ఇంతకంటే నిదర్శనం అవసరంలేదు.

గ్రాండ్ ట్రంకురోడ్డుకు ఆనుకొని వున్న ఈ స్థలం మొత్తం విస్తీర్ణం 79 సెంట్లు అంకణం ఆరువేల రూపాయల రేటు నధర వేసుకున్నా 30 లక్షలు చేస్తుంది. పైపెచ్చు చుట్టూ గట్టిమైన కాంపౌండ్ వాలు, మంచి సెల్లు నిర్మించి వున్నాయి. కూరగాయల అంగళ్ళు మాంసం అంగళ్ళు వున్నాయి. తెలుగు దేశం పార్టీ దీన్ని స్వాధీనం చేసుకుంటే వీరందరూ వీధుల పాలు కావలసి వుంటుంది.

పైగా మునిసిపాలిటీ! ఈప్రాంతంలో చెప్పుకోదగిన స్థలమంటూ వుండేది ఇదొక్కటే. మునిసిపాలిటీ దేనిక్కడ ఏమి చేయలన్నా, అంగుళం ఖాళీస్థలం దొరకదు. అసలు వున్న మార్కెట్‌ను ఊరవెలికి పార్టీ కార్యాలయాలకు కట్టబెట్టడం ఎక్కడి సాంప్రదాయం! ఏమిన్యాయం!

ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి బుజబుజనెల్లూరు దగ్గర అధికారులు ఒక ఎకరా స్థలం మంజూరుచేశారు. దానిలో

తరువాయి 7వ పేజీలో

CROWN-TV లో

వరల్డ్ కప్ ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతిని పొందండి...



నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఆథరైజ్డ్ డీలర్సు

స్టీరియో సౌండ్సు

(ఇండియన్ బ్యాంక్ ఎదురుగా)

ట్రంక్ రోడ్, నెల్లూరు. ఫోన్: 5428

వ్రతంచెడ్డా ఫలితందక్కలేదు- ఎన్‌సినిఇంకాచేర్చుకోలేదు!

కంద్రశేఖరరెడ్డి గురించి వారంవారం రవసరానికి పిలిచి పుండా ని. ప్రాయ కాకిమాత్రం మాత్ర విమర్శిస్తూపోయింది అనేది ఈ కరణం బ్రతికి పాదించారు. వచ్చి పాదించారు అన్నట్లు.చంద్రశేఖర రెడ్డి పార్టీలో పున్నా, లేకున్నా జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలందు ఇత్యం కలో ఉంటి పార్టీమ్మాత్ర ము కాకి రంద్రశేఖరరెడ్డి విషయమై ఇంగే ప్రజ సంఘటనా, పెరలి, వాడి పోతు న్న కెవిమ్మా మంత్రి రాజకీయ భవిష్యత్తు దర్పణంగా పుంటుందంటూ - మాత్ర వ్యాయక తప్పదంలేదు, మీరు చదవక గత్యంతరంలేదు.

ఇంటి ఇల్లాలు గదపదాటి, పరాయి గదపతొక్కి, ఎన్నడూలేనిది రాజకీయ రెంపలో తంమార్చినా; అధ్యాన్నమై పోతున్న తన బావగారి ప్రతుత్వను ఒక కాపాడి తేవడానికి కంకణం కట్టుకొని, ముఖ్యమంత్రితో మంతనాడినా; సిగ్గరపుకొని దేహి అని ఎన్టీ ఆర్ పాదాల దగ్గర చంద్రశేఖరరెడ్డి త్రణమిల్లి దామని తప్పుల దండంలో నతిపెట్టమని వేడుకున్నా.ఆ రామారావు గుండె ఎంత బండరాయోకాని ఇప్పటికీ కరగ లేదు, కరలికలేదు.

ఇది ప్రాపే వసాయానికే (13 శేది) చంద్రశేఖరరెడ్డి ఇచ్చిన క మాపణ పత్రం. దరభాగ్య కాగితం ఎక్కడ ఎట్టున్నవి ఒట్టనే పున్నాయి వాటిని పరిశీలించకాని, చంద్రశేఖరరెడ్డి పార్టీ లేకపై ఒక నిర్ణయానికి రావడంలేదు ప్రెసిడెంట్ ఎప్పుడూ ఒకగమనిస్తున్న వార్తలబట్టి ఈ రెండు వర్గాలు ప్రైవేటుగా నో, లేదా ప్రైవేటులో జగడాయే పార్టీ కేంద్ర కార్యవర్గం వసావేశంలో చర్చించి. తదుపరి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తూంది. ఏ కాని ఒక్కరు ఎన్నికల కమిటీ కన్వీనర్

జిల్లా రాజకీయాలు

పర్షమంటూలేదు పార్టీ పరిస్థితి ప్రశాంతకంగా పూర్తయి, ఆకర్షణీయ గ్రామ సాయిమంచి ఎన్నికలు జరపుకుంటూ వచ్చి. కేంద్ర కార్యవర్గం నిర్వహించిన వరకు వీటిని "పెండింగ్"లో పెట్టేస్తారో; లేక మరేదైనా పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారో ఆ భగవంతుడికే ఎరుక. పాపం, ఇటు రెవిన్యూమంత్రికి, ఇటు చంద్రశేఖరరెడ్డికి ప్రతం చెడినా ఫలితం దక్కేట్టులేదు; పైగా మరింత భ్రష్టుస్యం తప్పేట్టులేదు

ం ం ం

పార్టీ పునఃప్రవేశానికి పరతు ఏమో తెలియదుగాని, చంద్రశేఖరరెడ్డి గారు ఈ మధ్య చాలా గట్టిగా చెప్తున్నారు. హైదరాబాదు లో పత్రికల వారు ఎంత పొగడినా, పీ గరీ పీ వా చెవిదించి ఒక్కవరం అయిపోలేదు నెల్లూరులోకూడా ఆయన పేరుకి ఫోజ్ చేయడంలేదు.

ం ం ం

నెల్లూరు వాయకుల పుణ్యమా అని రాష్ట్ర రాజకీయాలింత పంజాబంగా పడి పోయినా, నెల్లూరు ఎమ్మెల్యేలు మరి ముఖ్యంగా ఆనం రామనారాయణరెడ్డి ఎటువంటి సంచలనా మూపపోవడం ఆశ్చర్యంగా వుంది. వ్యక్తిగా విభేదాలు చూపుకున్నంతమాత్రన అసక్తిలేదా వారిలో కన్పడడంలేదు.

ఈ రెండువారాల్లో ఒక్కఎమ్మెల్యేకూడా ఈ విషయమై వ్యాఖ్యానించలేదు; ఒక్క ఎమ్మెల్యే ఇటు ముఖ్యమంత్రిని కాని, ఇటు చంద్రబాబునాయుడ్ని కాని, కలిసి వకసిస్తి వివరించలేదు. వారూపిలవలేదు తాము రాజకీయదాదులమే కాపట్టు ప్రవర్తిస్తున్నారందరూ! రగత బంధాలు మించి కల్లోలం వసిన తర్వాత ఎవరైపు మొగ్గు వుందో ఇటు చూడాలి దూరాలో

—కొరవ 8 వ పేజీలో

ఈ వారం విశేషాలు

ఫిజీ రిపబ్లిక్

ఫిజీ రిచగుజాటువాయుధాలు కల్నల్ రబూకా ఫిజీని రిపబ్లిక్‌గా ప్రకటించారు.

నౌకాదళాధికారి

భారత నౌకాదళ ప్రధానాధికారిగా వైస్ అడ్మిరల్ జయంత్ గణపతి నాదకర్ణి నియమితులైనారు.

ఖలిస్తాన్ మండలి

11 మంది సభ్యులుగల ఖలిస్తాన్ మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు తుండ్ కమిటి ప్రకటించింది.

కొత్తపార్టీ

నేషనల్ పీపుల్స్ ప్రంట్ అనే పేరుతో శ్రీలంకలో ఎల్.టి.టి.ఇ. ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించింది.

టి. వి. కేడియో స్వాధీనం

కాఫ్లో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం నిర్వహిస్తున్న కేడియో, టి వి కేంద్రాలను శ్రీలంకలోని భారత శాంతిదళాలు స్వాధీనం చేసుకున్నాయి.

డేవిస్‌కప్

డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో భారత్ ఫైనల్స్‌కు చేరుకుంది.

ఉపాధి రుణం

భారతదేశంలో కరువు నివారణ కార్యక్రమం కోసం ఉపాధి ఉద్యోగిక అభివృద్ధి సహాయంగా 270 కోట్ల రూపాయల రుణ సహాయం ప్రకటించింది.

కాఫ్లో గన్లోలు

భారత శాంతి పరిరక్షకదళం దాడుల్లో ఎల్.టి.టి.ఇ కి చెందిన 250 మంది మరణించారు.

కాశ్మీర్ శరీ జయంతి

శరీ ధ్యాంపు శత జయంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి.

—కొరవ 8 వ పేజీలో

తరంగాలు

నేరమంతా ఏలేశ్వరులదా?

క్రిదిపాసులుచెప్పినట్లుగానికి వయస్సుతో దాపరం పెరుగుతున్నట్లుగా; వర వి పోతున్నదనే శికతో ఆస్తిపరుల వచ్చి వుంటుంది. లేకుంటే ఆయన, ముఖ్య మంత్రికి తనపై దురభిప్రాయం విర్మాణానికి వెల్లూరు ఏలేశ్వరులు కారణమనే ఆరోపణ పెంచుతూపోయేది.

ఎన్టీరామారావు ఉదయగిరి కర్మలు టులో నేను, మరొక ఆంగ్ల దినపత్రిక నెల్లూరు విలేఖరి కలిసి క్రిదిపాసులు రెడ్డిపై లేనిపోని దాడిని చెప్పారుట. నారాయణమ్మ కాంట్రాక్టు రద్దు కావ డానికి మేమిద్దరమే కారణమట గ్రామీణ క్యాంటీకళం పనుల జరభరితాలలో మంత్రి భాగం వుందని మేమంటేస్తే, ముఖ్యమంత్రి నమ్మడట. "ఎన్న" తనపై మండిపడడానికి మేమిద్దరం పుల్ల లెగదోశామని మంత్రిగారి ఆక్రోశం.

దీన్ని ఆయన మనసులో దాచు కోవడంలేదు. కప్పదివి వారందరికీ చెప్పు న్నారు. హైదరాబాదులో పత్రికలవారం దరి దగ్గరా చెప్పుకొని బాధపడుతున్నారు. ప్రెస్ కాన్ఫరెన్సులో సైతం ప్రస్తావిస్తు న్నాడు.

క్యాబినెట్‌తో రెండవ స్థానంలోవున్న నాయకుడ్ని ఆప్తరాళ్ ఇద్దరు జిల్లా విలే ఖరులు రాజకీయ వనోభంలో పడేయ గల్గే శక్తిపై రాష్ట్రంలోవుందా? ఆది పత్రికల వార్తలంతోకాక, నోటిమాటలతో ఆదరుకున్నదంటే పెన్నివాతైనా నమ్మ కాడా? ముఖ్యముఖం తెలియనివారు చెప్తే వమ్మే అర్థముకూడా ఎప్టీఆర్! తన పదవీకాలంలో కన్న కాస్త కనకవర్షాన్ని ఇంత దులుపుగా సంపాదించే స్థితిలో, తుమ్మితే ఊడి మూళ్ళతో ఆ మంత్రిత్వంపుంటే ఏమో! పుంటారేమో ఏమో?

విజయానికి ఉరుదుగిరి తర్వాత విలేఖ రుల వసావేశంలో మేమేకాదు, ఏ విలే ఖరీ పెద్దగా అడిగింది ఏమీలేదు. మేము కోరి విప్పించుకోవలసిందే ఎన్టీఆరేవడ్డ దాగిపోయేశాడు. ముంత్రిపై ఆయనకున్న ద్వేషాన్ని, అసూయాద్వేషాల్ని బహిర్గతం చేశాడు నారాయణమ్మ కాంట్రాక్టు రద్దుచేయమని మేమడగలేదు; ఆయనే ఉత్తర్వులిచ్చేశాడు. క్రాంతికథం రచ్చకు ఎంతో విలువిస్తుంటే మంత్రికి సంబం ధం వున్నా వర్త తీసుకుంటారా అటే మాత్రం, పెట్రేగిపోయారు!

విజయికి ఆ వసావేశంలో మంత్రి కంటి ముఖ్యమంత్రిపైనే ఎక్కువ విమ ర్శనాత్మక ప్రశ్నలు గుప్పిం దామనే మేము! కాళ్ళకు దండాలు పెట్టేంతవరకే దగ్గర్నుంచి, హెలికాప్టర్‌లో రక్కర్తుకొట్టి లక్షలు లక్షలు దుబారా చేస్తున్న విషయం వరకు ఎన్నో ప్రశ్నలు ఆయన్ను అడ్డింది పెట్టేవే అడిగాము.

ఆ తర్వాత "తెలుగుగోవెళ్ళే" విరు దాంకితులైన వసాదారాళా కమీషనరు సైరులు వస్తు వెలుక్కొంటూవచ్చి, "కరపలో నాటమాయిలు విసిరి వే, మమ్మ నోటిదాంబులు విసిరి ముఖ్య మంత్రిని కోభకెట్టారుకదయ్యా పాపం ఆయన వీటితో ఆరేరనరెండి నెలరోజుల పాటైనా నిద్రపోరు" అని బాధపడ్డారు. ముఖ్యమంత్రి అంతటివాడ్ని పట్టుకుని

—కొరవ 8 వ పేజీలో

Buy Now - Save Rs. 400/-

FROM 1-10-87 to 31-10-87

OLD PRICE	REDUCED PRICE
5975/-	5575/-

AUTHORISED DEALER

BABU ELECTRONICS

KAPU STREET NELLORE PHONE 4212 5078

ది నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నం. 2319-నెల్లూరు.

ఫోన్: 6536

మహాజనసభ నోటీసు

ఈ బ్యాంక్ యొక్క మహాజనసభ General body Meeting) తేది 7-11-87 శనివారం సాయంత్రము 3 గంటలకు, నెల్లూరు పర్మనెంటు ఫ్రీ ఇస్కీములో జరుగును. కావున బ్యాంకు సభ్యులందరు సమావేశమునకు పోకు కావలసిందిగా కోరడమైనది.

ఎన్. వెంకటేశ్వర్లు — అధ్యక్షులు

అరిగెల సుబ్బారావయ్య — ఉపాధ్యక్షులు

SHORT TENDER NOTICE

Rc. No. Extn. IV. 7883/87 Dt. 12-10-87

Sealed Quotations are invited for supply of Certified CSH 5 or CSH 9 Hybrid jowar seed for supply to any Arriculture Depot F.O.R. destination. The sealed quotations should reach Joint Director of Agriculture, Nellore on or before 19-10-87 before 3 P M The quotations will be opened at 4 P M on 19-10-87 in the presence of the Concerned or their nominees, The Joint Director of Agriculture, Nellore reserves the right to reject any quotation without assigning any reasons therefor and his decision is final. Payment will be made only on receipt of satisfactory germination results from seed testing laboratory.

Joint Director of Agriculture, Nellore.

జమీన్‌రైతు

ప్రమాదకరం!

శ్రీలంకలో శాంతిదళాల ప్రవేశం, కొరివితో తల గోక్కున్నంత పనిగా మారింది. భారతీయ సంతతి అనే సానుభూతితో, వారి రక్షణార్థం ప్రధాని రాజీవ్‌గాంధీ సైన్యాన్ని పంపితే చివరకు వారిని ఉసికొల్పి, తమపైనే యుద్ధానికి పురికొల్పుతున్నారు, శ్రీలంక తమిళులు.

జయవర్ధనే శక్తిదాహానికి తమిళ సోదరులు పతనమైపోకుండా, హతమారిపోకుండా కాపాడడానికే రాజీవ్‌గాంధీ శ్రీలంక శాంతి ఒప్పందానికి అందర్నీ మెడలువంచి ఒప్పించారు. తమిళ తీవ్రవాద సంస్థలన్నీ కూడా అందుకు సమ్మతించాయి. జయవర్ధనే తన జాతికి అవమానకరమని తెల్సినా, శ్రీలంక సైన్యాన్ని బ్యారక్స్‌లలో బంధించి, భారత సైన్యానికి దేశాన్ని అప్పచెప్పారు. తమిళ జనసాంద్రత అధికంగాగల ప్రాంతాలలో తమిళులకు, అదీ తీవ్రవాద సంస్థలు సూచించిన వారికే అధికారం కట్టబెట్టడానికి సమ్మతించారు. తీవ్రవాదుల నాయకుడు శ్రీ ప్రభాకరణ్ కూడా ఇందుకు అంగీకరించాడు. తాత్కాలిక ప్రభుత్వానికి తనపేర్ల జాబితా కూడా పంపాడు. అంతా అయిన తర్వాత ఉన్నట్టుండి, తోటి తీవ్రవాద సంస్థలపై తనకున్న అసూయతో తిరుగుబాటు ప్రకటించాడు; అమాయక తమిళులను రెచ్చగొట్టి భారత సైనికులపైనే తుపాకులు ఎక్కుపెట్టించాడు.

నరమాంసం మరగిన పులివలె ప్రభాకరణ్ వ్యవహరిస్తున్న తీరు- శ్రీలంక తమిళులనేకాదు, భారతదేశాన్నే చిక్కుల్లో పెడుతున్నది. దేశ దక్షిణభాగంలో ఇప్పటివరకు మన దేశానికి శత్రు ప్రమాదం లేదు. అయితే తమిళుల పోరు పడలేక జయవర్ధనే పాకిస్తాన్, ఇజ్రాయిల్, అమెరికా వంటి దేశాలను ఆశ్రయిస్తేమాత్రం మనదేశం ముప్పు ఎదుర్కోవలసివస్తుంది. అందుకోసమైనా భారత్ సైన్యాలు ఆ బుల్లిద్వీపంలో మకాం పెట్టడం తప్పనిసరి!

అయితే తమిళుల మూర్ఖత్వంవల్ల దేశం పలు ప్రమాదాలలో పడుతుంది! తన సంతతిపై తానే తుపాకులు గురిచేయవలసిరావడం ఒక బాధాకరమైన విషయం; అసలే ఉద్రేకపూరితులైన తమిళనాడు ప్రజలు అపార్థాలకు లోనైతే మరొక ప్రమాదం; 10 వేలకు మించి సైన్యాన్ని శ్రీలంకలో రోజుల తరబడి వుంచితే, సందుచూసుకుని చైనాయో, పాకిస్తానో ఉత్తరరంగంలో దాడికి సమకడితే మరీ ఘోరమైన ప్రమాదం; శ్రీలంకలో మనసైన్యం తమిళులను నివారించలేకపోతే ప్రతిష్టకు ప్రమాదం. ఇన్ని రకాలుగా భారతదేశాన్ని చిక్కుల్లో పెట్టి, తమ మూర్ఖత్వంతో తామూ పతనమై పోతున్నారు వీరు.

ఇంకొకప్రక్క ప్రభాకరన్ కరుణానిధి సహాయంతో తమిళులలో అపోహలు రెచ్చగొట్టడానికి యత్నిస్తున్నాడు. ఒకనాడు డిఎంకె 50 వేల విరాళమిస్తేనే నిరాకరించినవాడు, ఇప్పుడు ఆయన్ను ఆశ్రయిస్తున్నాడు; ఉద్యమాలు నిర్వహించమని ప్రాధేయపడుతున్నాడు.

వ్యక్తిగతమైన అధికార దాహంతో ప్రభాకరన్, ఎంజిఆర్‌పై కోపంతో కరుణానిధి తమిళులలో అశాంతి రేకెత్తించకముందే, భారత ప్రభుత్వం జాగ్రత్తపడి ఈ సమస్యను పరిష్కరించడం అవసరం. ఏమాత్రం ఆలస్యం జరిగినా దేశం చిక్కుల్లో పడిపోతుంది.

ఈ సందర్భంలో భారత సైన్యం ప్రతిభను, నిగ్రహాన్ని, ప్రాణత్యాగానికి సైతం వెనుదీయని మన సైన్యాన్ని అభినందించితీరాలి. శ్రీలంక తమిళులు ఇళ్ళలోచేరి, వృద్ధులను, పిల్లలను కవచాలుగా అడ్డం పెట్టుకొని తుపాకులు పేలుస్తుంటే; ప్రాణహాని జరగకుండా వారిని లొంగదీయడానికి భారత సైనికులు చూపుతున్న సహనం ఓర్పు ప్రశంసనీయమైనవి. ఒక్క విమానంలోవచ్చి, బాంబుల వర్షం కురిపిస్తే, క్షణాల్లో పీడా వదిలించేస్తారు. అయితే అది సాధారణ పౌరులకు ప్రాణహాని కల్గిస్తుంది కాబట్టి, తమ సైనికులనే బలిపెట్టి పోరాడుతున్నారు. ఇటువంటి త్యాగశీలురు, కర్తవ్యతా పరాయణులైన సైనికుల చేతిలో భారతదేశం ఎప్పటికీ సురక్షితమే!

జమీన్‌రైతు

15-10-1937

వెంకటగిరి రాజాగారి పట్టాభిషేకం

శ్రీ రాజా సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్రులవారి పట్టాభిషేకోత్సవం 14 తేదీ అతివైభవంగా జరుగబడినది.

(మా ప్రత్యేకవిలేఖరి)

వెంకటగిరి అక్టో 14-10-37

శ్రీ రాజా సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర బహదరుగారి జన్మదినోత్సవ (పట్టాభిషేకం) ఈదినం తగఉ 12 గంటలకు అత్యంతవైభవంగా జరుపబడినది.

పట్టాభిషేక స్థలం- ఇంద్రమహలు ఆవరణమధ్యనుండు వదికలో పట్టాభిషేకోత్సవం జరుపబడింది. అలంకరించిన పెద్దలు- శ్రీ బొబ్బిలి రాజా, సి. ఆర్. రెడ్డి, రావు సాహెబ్ పొణకా గోవిందురెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డిగారును, పానగల్ రాజా పార్థసారథి నాయనింగారును, జిల్లాకలెక్టర్ ఖాన్ బహదూర్ హుమాయూన్ సాహెబ్ గారును, జిల్లా పోలీసు సూపరెంటు ఇతర ఉద్యోగులును ఉచితాసనములపై ఆసీనులై యుండిరి.

సుమారు 20 వేలమంది ప్రజలు పట్టాభిషేకోత్సవమును చూచుటకు వచ్చి చుట్టు ప్రక్కల వెలసియుండిరి.

తీర్థములు- కంకణం- గంధి, తిరుపతి, పుష్పగిరి, కాళహస్తి మొదలగు క్షేత్రప్రసాదములు అంపబడెను.

జమీన్‌రైతు విలేఖరిని వెడలనంపుట

సంసదముపకు కొన్ని అడుగులు వెళ్ళగా అర్చట వుండిన పి. రాజగోపాలుగారు నన్ను మీ రేపత్రికా విలేఖరులని అడిగెను. "జమీన్‌రైతు పత్రికావిలేఖరి" నని చెప్పితిని. "మీకు వచ్చుటకు పర్మిషనువున్నదా" అని అడిగెను. వేదాంతాచారిగారు రమ్మనిరని చెప్పితిని. అచ్చట కూర్చొనివుండిన వేదాంతాచారిగారు నేను రమ్మనిచెప్పలేదు అని చెప్పిరి. నాకు ముందు వెళ్ళిన హిందూ, మెయిలు విలేఖరులను ఎలాంటి ప్రశ్నలువేయుబడలేదు. అందుకని నేను ప్లాటుఫారందిగి వెళ్ళిపోతిని.

పి. వి. సుబ్బారావు

జమీన్‌రైతు స్వంత విలేఖరి

రు 500 ల వెండికప్పు నజరానా

పట్టాభిషేక సమయంలో నెల్లూరు రు 500 లకు తక్కువకాని వెండి కప్పును సమర్పించుకోవాలని యూరోపియన్ ఉత్తర్వు వచ్చిందట. దాన్ని గూర్చి నెల్లూరు తలకాయలు బుర్రగోకి వాపోతున్నారు.

నెల్లూరు మునిసిపాలిటీ (విమర్శకుడు)

ఎ. సి. సుబ్బారెడ్డి

ఎ. సి. సుబ్బారెడ్డిగారు కాంగ్రెసు తరపున మునిసిపాలిటీకి పోటీచేస్తానని కాంగ్రెసు అధ్యక్షుని దర్ఖాస్తులో దాఖలుచేసిన అప్లికేషను వివాదంలో వుండగానే మిత్రుడు రాజేంద్రరావు దాఖలుచేసిన కార్పొరేషన్ కమిటీ జాయింటు సెక్రటరీ పదవి అంగీకరించడం-

జస్టిసు పత్రిక ఆగిపోయింది

"జస్టిసు" (ఇంగ్లీషు) పత్రిక ఆగిపోయింది-మద్రాసు నగరంలో ఉన్న ఏంకటాయ్యే మరొక ఇంగ్లీషు పత్రికకే జమీందారు స్థాపకతారని జమీందార్లచే స్థాపించబడి గోపాలరెడ్డిగారిచే శంకుస్థాపనచేయబడ్డ "భారతమాత" కాఫీ హోటల్లో అనుకుంటున్నారు.

50 ఏళ్ల క్రితం ఈవారం

ఇంత దిగజారిపోయిన తర్వాత ముష్టి మంత్రిత్వం లేకుంటే ఏమి?

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈమధ్య ఇస్తున్న పత్రికా ప్రకటనలు చూస్తుంటే రోతగల్గుతూంది. నా ప్రాణాన్ని, మానాన్ని కుటుంబాన్ని తణంగాపెట్టి రామారావుకు సేవచేస్తాను, అవసరమైతే గొంతు కోసివ్వమన్నా ఇస్తాను అని ఆయన అంటున్న మాటలు వింటుంటే ఏవగింపు కల్గుతూంది క్యాబినెట్‌లో రెండవస్థానంలో వున్న వ్యక్తి ఇంత దిగజారి పోవడం అవసరమా? ఇంత నేలబారుకు దిగిపోయిన తర్వాత ఆ మంత్రిపదవి అనుభవించకపోతే ఏమి? అది లేకుంటే కిరీటాలు రాలిపోతాయా? తిండికి జరగదా?

సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరో ముఖ్యమంత్రులను ఎదిరించి, పోరాడి, ప్రజలచేత సెహభాష్ అనిపించుకున్న శ్రీనివాసులురెడ్డి అష్టగాలి మంత్రిపదవి కోసం ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, భార్యనుసైతం రాజకీయ రొంపిలోకి దింపి అటు తన పరువు, ఇటు తన కుటుంబ ప్రతిష్ట పాడుచేసుకోవడం ఎందుకు? ఆయన ప్రస్తుత ధోరణి చూస్తుంటే, మతి భ్రమించిందా అని ప్రజలు విస్తుపోతున్నారు. శ్రీనివాసులురెడ్డి ఒక్కసారి మంత్రిత్వ పంజరంవదలి ప్రజల్లోకి వస్తే తెలుస్తుంది- ఆయన పరువు ఏ స్థాయికి పడిపోయిందో; ప్రజలు ఎంతగా ఈసడించుకుంటున్నారో!

గూడూరు -వై. కృష్ణారెడ్డి

బాలకార్మికుల వెట్టిచాకిరి

బాలకార్మికులకు ఇవ్వాల్సిన వేతనం, పని గంటలు, వయస్సుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు వున్నప్పటికీ గూడూరులోని మైకా కార్మికులకు ఈ చట్టాలు వర్తించడంలేదు. ముక్కుపచ్చలారని ఆరేళ్ళ పసిబాలలచేతకూడా మైకాలో పనిచేయిస్తున్నారు. వీరికి పని గంటలతో నిమిత్తంలేదు, ఎంతసేపు పనిచేయించినా వీరికిచ్చే కూలి రోజుకు ఒకే ఒక్క రూపాయి. లేబర్ ఇన్స్పెక్టర్ నోరువిప్పడంలేదు. తమ హక్కులేమిటో ఈ పసికందులకు తెలీదు. వీరికి న్యాయం చెయ్యాలి.

గూడూరు -కొండా నవీన్

చెరకు రుణాలు- ఒక సూచన

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కింద సుమారు 8 వేల ఎకరాల్లో చెరకు సాగు జరిపేస్తున్నారు ఫ్యాక్టరీవారు రైతులకు ఎకరానికి 2500 రూపాయలు నగదు రూపంలో 500 ఎరువులకోసం రుణాలు మంజూరుచేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీకింద ఇచ్చే కోట్లాది రూపాయల రుణాలు జిల్లాలోని వాణిజ్యబ్యాంకులద్వారాకాక, సహకారసంఘాలద్వారా ఇస్తే రుణాలపైవచ్చే ఆదాయం సహకార సంఘాలకు లభిస్తుందిగదా! చిత్తూరు జిల్లాలోని చక్కెర ఫ్యాక్టరీ రైతులకు అప్పులు సహకార సంఘాలద్వారానే ఇస్తున్నారు. మన జిల్లాకుకూడా ఈ పద్ధతి ఉపయోగకరంగా ఉండవచ్చునేమో పరిశీలించాలి.

జనమడుగు -గునుపాటి గోపాలరెడ్డి

అధ్యక్షుడు, జనమడుగు సహకార వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్

-కొరవ 10వ పేజీలో

KONARK TV

గొప్ప అవకాశం

ప్రపంచ క్రికెట్ వీరులను మీ ఇంటికి ఆహ్వానించండి

(గ్రండిగ్-West Germany)

రూ. 850/- చెల్లించి టి.వి.ని మీ ఇంటికి తీసుకొని వెళ్ళండి! వివరములను సంప్రదించండి.



M/s. సమ్‌తింగ్ స్పెషల్

పినాకిని సూపర్ మార్కెట్ ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్ : 7405

రిఫ్రిజిరేటర్లు, మిక్సీలు, వాషింగ్ మెషిన్లు మొదలగునవి సులభ వాయిదాలలో లభించును.

Raasi
sanitaryware

DEVARAYA AGENCIES

నెల్లూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

E. P. No. 113/84

Kovur O. S. No. 137/81

యూనియన్ ఆఫ్ ఇండియా రిప్రెజెంటెడ్ బై సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు ఆఫీసెస్ నెల్లూరు డివిజన్ నెల్లూరు. -పిటీషనరు

Vs.

లక్ష్మి ఫైనాన్సు కార్పొరేషన్ లిమిటెడ్ నెల్లూరు రెప్రజెంటెడ్ బై పార్టనర్సు
1) రాతికొండ ఆచ్చయ్య
2) బి.వి. హెచ్. కోటేశ్వరరావు
-రెస్పాండెంట్లు

– వేలం నోటీసు –

ఐందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా రెస్పాండెంట్లు తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట తేది 26-10-1987 ఉదయం 10 గంటలు మొదలు సాయంత్రం 5 గం॥ లోపు వేలం జరిపెదరు. కాన పాట దారులు పాట పెట్టుకొనేది.

ఐటమ్ 1 రాతికొండ ఆచ్చయ్య తాలూకు నెల్లూరు టౌన లక్ష్మీపురంలో డోరు నెం. 3/455 గల 30 అంకణముల ప్లాటులో కట్టబడిన 15 అంకణముల మిద్దె యిల్లు.

హద్దులు: తూ) దివంగత వెంకటేశ్వర్లు ఇల్లు, ద) రాజా వెంకటశేషయ్య ఇల్లు, ప) వెంగమణి మోటారు వర్కు షాపు, ఉ) మునిసిపల్ రోడ్డు

డి. హో. విలువ రు. 20,000/-
అమీనా విలువ రు 50,000/-

ఐటమ్ 2 బి. వి. హెచ్. కోటేశ్వరరావు తాలూకు నెల్లూరు టౌన లక్ష్మీపురంలోని డోరు నంబరు 3/541 గల 34 అంకణముల స్థలంలో కట్టబడిన 25 అంకణముల మిద్దె యిల్లు

హద్దులు: తూ, టి. వి. సుబ్బయ్య ఇల్లు, ద) హనుమంతరావు ఇల్లు ప) మునిసిపల్ రోడ్డు ఉ) మెంటా నారాయణసుబ్బయ్య యిల్లు

డి హో. విలువ రు. 25,000/-
అమీనా విలువ రు. 60,000/-
-చిల్లకూరు సుందరరామిరెడ్డి
పిటీషనరు తరఫు అడ్వొకేటు

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్లు, వగైరాలకు మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్సునందు
విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడినప్పటికీ, జెనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తి చేసి ఇవ్వగలము.
ఆటో జెరాక్స్
రాఘవేంద్రపేట సెంటరు, నెల్లూరు
గ్రామ్సు: జెరాక్సు ఫోను: 3649

Heartfelt Thanks

I am glad to inform you that I have been selected for NTS Scholarship - 1987 (National talent search exam) awarded by NCERT New Delhi.

I convey my sincere and Heartfelt Thanks to Lion B. Divakar Murthy and other members of staff of Deepa Study Circle for their untiring efforts in training the students for NTS exam.

The entire credit of my success goes to their dynamic approach and innovative coaching.

I hope and wish that the institution would reach great heights and achieve even finer results in the years to come.

-MLN PRASAD

In the Court of the District Judge, Nellore.

Guardian -

O. P. No. 541/1987

In the matter of the guardianship of the Minors Shaik Sirajuddin, Shaik Ghouse unnisa, Shaik Rayaz, Shaik Raheemunnisa W/o. Shaik Ahamed Hussian Muslim, aged about 55 years residing at Azad Street, Kavali

-Petitioner

నెల్లూరు, పోలీసు డిపార్టుమెంటు నుండి మైనర్లకు రావలసిన పైకం రాబట్టు కొనుటకుగాను పై పేర్కొనిన మైనర్లు అగు షేక్ సిరాజుద్దీన్. షేక్ గౌస్ ఉన్నీసా, షేక్ రయాజ్ గార్లకు తల్లి అగు పిటీషనరును పర్సన్ అండ్ ప్రాపర్టీ గార్డియన్‌గా అపాయింట్ చేయుమని కోరుచు పిటీషన్ దాఖలా చేసినందుకు జనరల్ నోటీసు నిమిత్తం తేది 26-10-87 వాయిదా వేసి యున్నారు. కాన ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల సదరు తేదీన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను, లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

-టి.వి. సుబ్బారావు
పిటీషనరు తరఫున అడ్వొకేటు

కావలి సబార్డినేట్ జడ్జి వారి కోర్టులో

E. P. No. 26/81

S. C. N. 543/69

వల్లూరు కొండయ్య -డి హో
కాను రోశిరెడ్డి -జె డి

S/O వెన్నారెడ్డి అమ్మార కొండూరు కావలి తా॥ నెల్లూరు జిల్లా అను వారికి

ఈ నెంబరు ఇ పి పై డ్యూ లు దాఖలా ఆస్తి ఆస్తి యేలం పరత్తులు నిర్ణయించుటకు గాను 021-R 66 ప్రకారం నీకు సేల్ నోటీసు నిమిత్తము 26-10-87 తేది వాయిదా వేయబడి వున్నది. ఆ దినం నీవు పగలు 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై నీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేనియెడల నీ పరోక్షమందు ఎక్సపార్టీగా తీర్మానించబడును.

-వై. జానకిరామయ్య
డి హో అడ్వొకేటు

ఆహా..ఏమి ఈ నెల్లూరు నగర రహదారుల సౌందర్యము?

'నగరంలో వాన' అంటే రిటి కవుల నందులలో నుంచి చూస్తూ అద్భుతమైన గేయ కావ్యం వ్రాసు కవి కుందుర్తి! అయితే నెల్లూరుకు ఓసుక వచ్చి, వాన కురిసిన తర్వాత మన రోడ్ల సౌందర్యాన్ని చూసితే, ఆశ్చర్యంతో మూర్ఛపోతారేమో! ఆవధులు మించిన భావావేశంతో ఒక గ్రంథమే రాసిస్తారేమోననిపిస్తుంది.

నెల్లూరు రోడ్లు ఎంత రాసినంత సేపూ అమాయకంగా కనిపిస్తాయి. గుంటలు మిట్టలనే సహజాభరణాలు ధరించి, ఎర్రదుమ్ము పౌడరు ఒళ్ళంతా రాసుకుని, అక్రమంగా వాలు పైట అలవోకగా జారుస్తూ, నెల్లూరు వెరజాణలను తలపింప చేస్తుంటాయి.

వాన వస్తేదాని - వాటి సౌందర్యం ఇనుమడిస్తుంది. ముఖ్యాతిక భాగం రోడ్డు కటాక్షాలే అక్షతాయి. తెప్పలేమ కుని తిరగవచ్చు. కొలవాసరకా బురద పూలి ఆగా మారుతాయి. ఎక్కడ గుంటవుందో, ఎక్కడ మిట్ట వుందో తెలియక నడిస్తే, కాలు పెడితే మోకాలి లోతున కాలు కూరుక పోతుంది. అజాగ్రత్తగా వుంటే నడుమ వాలికరడు భాయం. ఎంత జాగ్రత్తగా నడిచినా, రోడ్డునపోయే వాహనాలు మన ఒళ్ళంతా బురదతో సంప్రోక్షణ చేయడం తప్పనిసరి!

వాన వచ్చి ఆగిన తర్వాత నెల్లూరు రోడ్లని తిరగాలంటేనే ప్రాణం చచ్చి పోతుంది. ఒకచోట, రెండు చోట్లకాదు, ఊరంతా ఇదే పరిస్థితి! స్టోన్ హౌస్ పేట చిన్నబజారు, సంతపేట, మాగుంట లేఅవుట్, అంగళ్ళలోని వెలగవారం, కూరగాయలు అన్నీ కలిసి మురిగిపోయి, బురదగుంటలో ఘోరంగా తయారౌతు న్నాయి దీనివల్ల రోమలబారి రెట్టింపవుతుంది.

నెల్లూరు సంగతులు

మునిసిపల్ అధికారులు అసలు రోడ్ల విషయమే పట్టించుకుంటున్నట్టులేదు లక్షలు కోట్లు ఖర్చుపెట్టి సిమెంటురోడ్లు వేయాలనిలేదు, కనీసం కంకర తారుతో గుంటలు పడిన రోడ్లను మరమ్మత్తుచేయలేరా? అడుగు ఎత్తుక పేరుకునిపోతున్న మట్టిని చిమ్మించలేరా? పౌరుల ప్రాణాలతో చెలగాటం వారికి సరదాగావుందా?

పోలీసుల పెళ్ళి

అంటే పోలీసులు చేసుకున్న పెళ్ళి కాదు; పోలీసులు చేసిన పెళ్లి. పాతికేళ్ళు రాకపోయే వత్సరం వయోవేదిక లక్షణములు తీసుకున్నాయి. దత్తతకు పెళ్ళి దత్తత చేసి పెళ్ళి పెద్దలనిపించుకున్నారు.

నెల్లూరు పోలీసు అధికారులు మొన్న మధ్య ప్రేమించుకున్న ఒక జంటకు అడ్డంకులు తొలగించి పెళ్ళి జరిపించారట. 11 వార్డు నివాసి ఈదూరి నారాయణ స్వామి కూతురు ఈదూరి చెన్నమ్మ, యశము కాలనీ పాపురస్తుడు చెంచు రామయ్య కొడుకు భాస్కరరావు ప్రేమించుకున్నారట; చెన్నమ్మ గర్భవతి కూడా అయిందట ఈ సంగతి తెలిసి ఆ ప్రబుద్ధుడు చల్లగా జారుకుని కట్నం కోసం వేరొక అమ్మాయిని పెండ్లాడటానికి ప్రయత్నాలు ప్రారంభించాడట. దాంతో నారాయణస్వామి నెల్లూరు డి ఎస్పీ శ్రీ కె. నర్సింగరావుకు ఈ విషయమంతా విన్నవించుకున్నారట నర్సింగరావు పెద్దమనసుతో అబ్బాయి తలిదండ్రులను పిలిపించి, మాట్లాడి, పెళ్ళికి ఒప్పించారట.

నెల్లూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. సత్యనారాయణరావు, కానిస్టేబుల్ ఉష్ణసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ పట్టా బలరామ రెడ్డి, 11 వార్డు కౌన్సిలర్ శ్రీ కె సుందరరావు ఈ పెండ్లికి పెద్దరికంవహించి వధూవరులను ఆశీర్వదించారట. శుభం!

—తరువాయి 11వ పేజీలో

న్యూస్ పొయిట్రీ

శ్రీనివాసులురెడ్డి:

అన్నకు తమ్ముడం నాడు
పత్రికల కెక్కాం నేడు:
కాదంటే కలుగుతుంది; కీడు
తప్పదు రాజకీయాల్లో దిగజారుడు
అధికారం కిక్కిచ్చే మైకం:
....జాగింపరంతా యాదృచ్ఛికం!!!

గోడ పత్రిక :

నెల్లూర్లో
జాడలేకుండా పోయిన
గోడపత్రిక: నగరజ్యోతి
స్వాతంత్ర్య సమరశంఖం
పూరించిన ఆ ప్రదేశం
పర్కుపాపు రణగొణ
ధ్వనులతో విలపిస్తున్నది: కాలగతి
త్యాగశీలురు- ధన్యజీవులు
ముత్తరాజు-ఇంద్రగంటి-గంతవరపు
ఆత్మలు నీడల్లా తిరుగుతుంటే
అర్ధరాత్రి కలుగుతీరి
దాన్ని పునరుద్ధరిస్తే జరుగుతాంరి!!

వాన కురిసింది!!

ఒరేలియా అల్పపీడనం
దానికప్పిన క్రొత్త పవనం
వాతావరణంలో చల్లదనం
వేడితగ్గి వర్షాభ్రమేఘం
నేలకిక్కుకు సాగివచ్చింది:
ఆకాశంలో....
ఉరుము ఉరిమింది
మెరుపు మెరిసింది
నెల్లూరుమీద....
వాన కురిసింది!!!

-పేపకొమ్మ గోపాలరావు

పద్యాలు-గేయాలు

మంటల్లో మహిళ

-జయంపు కృష్ణ

అభ్యుదయపు దారుల్లో
అనల్పపు మలమూత్రాదుల-
నాగరికపు ప్రపంచంలో
నాగజెముడుల ముళ్ళపొదల-

ఇంతఇంత ఎదుగుతున్నా
వింత సంధిప్రేలాపనల-
సభ్యతా సంస్కారాలున్నా
సామాజికస్పృహ మున్నామన్నా-

అమ్మా! రూప్‌కన్వార్ చెల్లి!
మొగ్గగానే మాడిపోయిన మల్లి!!
నిజానికి మహిళ మాజాతి పాలవెల్లి
భరతమాత మన అందరికీ తల్లి-

నీ గుండెల్లో గునపంగుచ్చి
నీకు గుడికట్టిస్తారటమ్మా!
కూడిన నీ రక్తమాంసాలతో
మంగళహారతు లిస్తారటమ్మా!
ఇది మతాచారమా?
ఇది అందరికీ నమ్మకమా??

ఓ భారతీయులారా!
పవిత్రభూమి పుత్రుల్లారా!!
తథాగతుని వారసుల్లారా!!
గొంతెత్తి అరుస్తున్నాను

ఈ దురాచారాన్ని, దౌష్ట్యాన్ని
ఆపలేరా? అంతమొందించలేరా??
ఈ వేళంలో
ప్రతిష్ఠ దాపురేక
జాతి మొహానకప్పె నల్లకోక-

(రాజస్థానలో శ్రీమతి రూప్ కన్వార్ సతిసహగమనానికి నిరసనగా కవి వ్రాసిన కవిత)

కరెంటు స్వరూపం

గ్రిద్దలూరు గోపాలరావు

నిత్య జీవితంలో
నేనెంతో అవసరం
అవసరం తీర్చేకన్నా
అవస్థలు పెడుతున్నా
అసలు నేనంటే
ఎవరికో తెలుసా?
వివరాలు కావాలా,
పోయగా గాలివీచినా
ధారగా వాన కురిసినా
హడలిపోయి
తోక ముడుస్తాను!
రాత్రిపూట
తింటి తింటుంటే
ఉన్నట్టుండి
కొండెక్కేస్తాను!
దూరదర్శనలో
క్రికెట్ ఆట
టెన్నిస్ పోటీ
తెలుగు సినిమా
హిందీ ఫిల్ము
ఆనందించే 'త్రిం'గ
అంతర్థానమై
మధ్యమధ్యన
ఇబ్బంది పెట్టా!
రామాయణంలోని
కనుమరుగు వా తీరాల.
ఎప్పుడు వస్తానో
ఎప్పుడు పోతానో
నాకే అంతుపట్టదు

—తరువాయి 11వ పేజీలో

ఇట్నే ఇబ్బంది పెడితే కాలువపని సాగనివ్వం!

తెలుగుగంగ ముంపు గ్రామాల రైతులు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. తమ పట్ల నిరాదరణతో, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కాలువ త్రవ్వకంపనిని ఒక్క అంగుళం ముందుకు జరగనివ్వము?!

ముని గి పో యే పొలాల, ఇళ్ళకు ప్రభుత్వం ఇవ్వజూపుతున్న నష్టపరిహారం మొత్తం, దాన్ని నిర్ణయించడంలో, చెల్లించడంలో జరుగుతున్న జాప్యం, అవినీతి వీరి ఆగ్రహానికి కారణాలు.

తెలుగుగంగ స్పెషల్ కలెక్టరు శివశంకరు విలువలు పట్టించుకోకుండా తనకు తోచిన రీతిలో రేటు నిర్ణయిస్తున్నారట. 1980 లోనే 15 వేలు పలికిన భూమికి 7 వేల ధర నిర్ణయించారట. 1984 లో గెజిట్ ప్రకటన పూర్తయి, ఇప్పటికీ డబ్బు చెల్లించని రైతులకు చట్ట ప్రకారం చెల్లించవలసిన వడ్డీని ఇవ్వకుండా నిరాకరిస్తున్నారట. రైతులను బెదిరిస్తున్నారట.

మాగాణిభూములనుకూడా మెట్టభూములుగా ప్రకటిస్తున్నారట; పేదల దిఫారం పట్టాలను పరిహారానికి అర్హత లేనివిగా ప్రకటిస్తున్నారట; పూరి గుడిసెలవారిని వేధించుకు తింటున్నారట. అదేమిటయ్యా అంటే కోర్టుకు పొమ్మంటున్నారట.

నమ్ముకున్న నేలతల్లిని, కాపురముండే ఇంటిని ప్రభుత్వానికి ఇవ్వగలిస్తున్నప్పుడు, తమను ఇట్లా పీడించడం, వేధించడం రాదుసుమని తెలుగుగంగ రైతుల సంఘాధ్యక్షుడు శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని తమకు జరుగుతున్న అన్యాయాలను నివారించకుంటే రైతులందరం మూకుమ్మడిగాపోయి కాలువ త్రవ్వకం పనికి ఆటంకం కల్పిస్తామని హెచ్చరిస్తున్నారాయన

జిల్లా వార్తలు

హీరో కృష్ణకు అభినందనలు

ఆంధ్రరాష్ట్ర దళితసంక్షేమ సంఘ ఛైర్మన్‌గా నియమితులైన హీరోకృష్ణకు గూడూరు డివిజన్ హరిజన సంక్షేమ సంఘ నాయకుడు శ్రీ పత్రి ఆదిశేషయ్య అభినందనలు అందజేస్తున్నారు. ఈ నియామకం చేసినందుకు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రాపూరు సాహితీసమితి

రాపూరు సాహితీసమితి ఆధ్వర్యంలో విజయదశమినాడు నెల్లూరు శ్రీ శ్రీనివాస నాట్యమండలివారు రాపూరులో వి. పి. పి. కె. జూనియర్ కాలేజి ఆవరణలో అన్నమాచార్య నాటకాన్ని ప్రదర్శించారు. సర్వజనరంజకంగా పుట్టింది ప్రదర్శన, అన్నమయ్య పాత్రధారి శ్రీ తిరుపతి హరగోపాల్, చిన్న అన్నమయ్యగా నటించిన కుమారి ఎ. పి. మైథిలి, దర్శకుడు శ్రీ టి. ఎ. పద్మనాభరావు, నిర్వాహకుడు శ్రీ ఎస్. శ్రీనివాసమూర్తి పలువురి ప్రశంసలు చూరగొన్నారు.

హౌసింగు కాలనీలకు రిబ్బను కత్తిరింపు

కావలి మండలంలోని మాలెనపాలెం, కోవూరు మండలంలోని సీతారామపురం, అల్లూరు మండలంలోని ఉద్దెపగుంట గ్రామాల్లో నిర్మించిన హౌసింగ్ కాలనీలకు జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి ఇటీవల రిబ్బను కత్తిరింపులుచేశారు. మాలెనపాలెంలో 91 ఇళ్లు, సీతారామపురంలో బలహీన వర్గాలకు 14 ఇళ్ళు, ఉద్దెపగుంటలో గిరిజనులకు 124 ఇండ్లు 28 లక్షల 80 వేల రూపాయల ఖర్చుతో నిర్మించారు.

అల్లిమడుగు రక్షిత నీటిగోడు

ఇక్కల పోట్లాటలో దూడల కాళ్ళు విరిగాయన్నట్లు పంచాయితీ అధికార్లు, మండలాధికార్ల గొడవలో హరిజనులు నోళ్ళెండిపోతున్నాయట; బోగోలు మండలంలోని అల్లిమడుగు గ్రామ హరిజనుల గోడు ఇది; ఈ గ్రామంలో దాదాపు 200 హరిజన కుటుంబాలు వున్నాయట; రక్షిత నీటి పథకం క్రింద గ్రామంలో ఒక ఓవర్ హెడ్‌ట్యాంకు కూడా కట్టారట. కానీ ప్రజలకు నీళ్ళ సరఫరా మాత్రం జరగడంలేదు. ఇదేమంటే పంచాయితీవారు తమ వాటా డబ్బు చెల్లించలేదన్నారట. గత మూడు నెలలుగా ఇదే సాకుతో కనెక్షను ఇవ్వకుండా ఎగనామం పెడుతున్నారు. గ్రామస్థులు మూడు కి. మీటర్ల దూరంలో వున్న తెల్లగుంట గ్రామానికిపోయి మంచి నీళ్ళు తెచ్చుకోవలసివస్తున్నది. ఎట్లాగైనా తమకు మంచినీళ్ళు ఇప్పించమని గ్రామస్థులు అడిగితే "మాదగ్గర డబ్బు లేదు" అని పంచాయితీవారు మొన్నాయట. మండలాధికారులు నోరు విప్పడంలేదు. మండలాలు ఏర్పాటు చేస్తే దాలా; సకల సౌకర్యాలూ మీకుంగిటకే సమకూర్చగలమని చెప్పిన తెలుగు అధినేతలు నోటిపోతున్నారు, ఈ గ్రామస్థులకు ఏమిసమాధానం చెపుతారు?

—కొరవ 8 వ పేజీలో

FOR SALE

7 PLAY CORRUGATED BOXES

IN

EXCELLENT CONDITION

About 1200 Boxes in size 14'' x 14'' x 14'' are available per month in almost Brand New Condition. Price : Negotiable.

Please Contact :

M/s. VINLON SYNTHETICS LTD,,

Navalak Gardens, NELLORE-2 Phone: 7510

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

E. P. No. 327/85 O. S. No. 37/83

పోతిరెడ్డి కృష్ణారెడ్డి —D. H. R

కొడవరపు రమణారెడ్డి —J. D. R.

బహుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా యీ డిక్రీ జారీకిగాను జె డి స్థిరాస్తిని యీ కోర్టువారు తే 9-11-87 ది పగలు గం 10-30 ల నుండి సాయంత్రము 5-30 ల లోపల బహిరంగముగా యాలము వేయబడును. పాటదారులు పాట పెట్టుకొనవచ్చును

షెడ్యూలు:- నెల్లూరు డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు రిజిస్ట్రేషను, బుచ్చిరెడ్డిపేట మండలం, బుచ్చిరెడ్డిపేట సబ్ రిజిస్ట్రారుగలో చేరిన బుచ్చిరెడ్డిపేట మండలం తండా...లోని బుచ్చిరెడ్డిపేట బిట్ 1లో చేరిన

కట్టా నెం.	సర్వే నెం.	విస్తీర్ణం య. సెం.
268	768 బి	0-67
268	770	2-83
268	769 బి	1-29

మొత్తం య 4-79 లో య 4-62 టు

270 680 య 3-76 టులో య 1-52 టు

మొత్తం య 6-14 టులో నగం పడమర భాగం య 3-07 లకు హద్దులు: (తూ) కట్టా శీనురెడ్డి భూమి (ద) సొరుదల కాల్వ (ప) పుర్చంలబల్లి రామిరెడ్డి భూమి కొంతవరకు. చిల్లకూరు మధుసూదనరెడ్డి భూమి కొంతవరకు మరియు పుంటకాల్వ కొంతవరకు. ఉత్తరం: సొరుదలకాల్వ

ఈ హద్దులలోని విస్తీర్ణం య 3-07 సెంట్లు ప్రతివాదికి వారి కుటుంబ పంపకములలో సంక్రమించి ప్రతివాది హక్కుభుక్తములలో వుంటున్న ఆస్తి.

వారి విలువ : రూ 5000.00 అమీనా విలువ: రూ 9700/-

వి. కోదండరామయ్య

డిక్రీహోల్డరు అడ్వకేటు

పినాకిని తీరం

రెండు సంఘటనలు

దర్పుకెక్కిన నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారి మంత్రిత్వపు వ్యవహారం చూస్తుంటే నాకు పాత సంఘటనొకటి జ్ఞాపకానికొస్తున్నది. స్వర్గీయ ఏ. సి. సుబ్బారెడ్డి గారుకూడా సంజీవయ్యగారి మంత్రిత్వంలో సంచలనం కల్గించారు. ఆ ప్రజానాయకునితో ఈయనను నేను పోల్చడంలేదు; ఆ గుండెగల పుణ్య మనిషితో ఈయనను నేను సమానుణ్ణి చేయడంలేదు; మంత్రిత్వంకంటే వ్యక్తిత్వం, ఆత్మగౌరవం ప్రాణప్రదంగా భావించిన ఆ మనుష్యునితో, మీసంగల మగాడికో. ఈయనను నేనుసరిపోల్చడం లేదు; ఆయనతో ఈయనను పోల్చడం అపచారమే అవుతుంది. ఈ రెండు సంఘటనలమధ్య, ఈ ఇరువురిమధ్య పోలికంటా వారివారి మంత్రిత్వాలు పొందిన బహుళప్రచారం, సంచలనాలకు సంబంధించి మాత్రమే!

1962లో ముఖ్యమంత్రిగావుండిన సంజీవయ్యగారికి, ఆయన మంత్రివర్గంలో సభ్యులైన ఏ. సి. సుబ్బారెడ్డికి విభేదాలొచ్చాయి. అంతకుముందు వారిరువురు అప్తమిత్రులు; అటుపైని వారు బద్ధ విరోధులైనారు. ఎందుకంటే మొదటినుంచి పట్టాభి రామారావుగారికి ఏ. సి.కి సరిపడేదికాదు. రాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఎన్నికలో పట్టాభిరామారావు అభ్యర్థిత్వాన్ని ఏ. సి. వ్యతిరేకించాడు; అదిసంజీవయ్యకికోపకారణమైంది. దాంతో ఏ. సి. మంత్రిత్వాన్ని కృష్ణప్రాయంగా ఎంచి వైదొలగాడు. మంత్రిత్వంకంటే తనకు ప్రజా స్వామ్య సూత్రాలు, స్వతంత్ర్య సాత్వంత్ర్యాలు ముఖ్యమని ప్రకటించాడు. ఆ సంఘటన రాష్ట్రంలోనేగాదు దేశంలోనే సంచలనం కల్గించింది; అంతటి సామర్థ్యం ఏ సి పట్లనే వుండింది. ఆ సమయంలో కేంద్ర మంత్రిగా వుండిన శ్రీ గోపాల

—కొరవ 10వ పేజీలో

మ్యారేజిఫంక్షన్ సందర్భముగా "స్పెషల్ డిజైన్లు" వచ్చియున్నవి. Phone 5420

Raymond's VIMAL GWALIOR

ఆథరైజ్‌డ్ షోరూమ్

విమల్ శిల్క్ హౌస్

కాపువీధి * నెల్లూరు-1

నిర్మల వక్కపొడి

నిర్మల 10 పైసల వక్కపొడి

9-9-87 నుంచి కొత్త రుచిని

గమనించవలసిందిగా కోరుచున్నాము.

Buy Now - Save Rs. 400/-

From 1-10-87 to 31-10-87 only

a limited quantity of

Kelvinator

REFRIGERATORS

are available at a very

SPECIAL DISCOUNT



	OLD PRICE	REDUCED PRICE
165 Lts.	5975-00	5575-00

SAINATHAN & Co.,

TRUNK ROAD, NELLORE. Phone: 5078

నెల్లూరు దబ్బళ్లు
విమర్శకుడు

తుఫాను తప్పింది!

నెల్లూరుకు తుఫాను ప్రమాదం తప్పిపోయింది. అయితే మునుపన్నడిగనా వెన ఐదు జుటుగు! అసలు అప్పుడు ఫలానా నెలలో తుఫాను వస్తుందని చెప్పలేకున్నాము అతివృష్టి ఊహించలేకపోతున్నాము 1985, 1986 లో తుఫాను ప్రమాదం సమీపించి తప్పిపోయింది. 1985 డిసెంబరులో మాత్రం తుఫాను సంభవించి శ్రీహరికోట వద్ద దాటింది; ప్రాణ నష్టం కాని ఆస్తి నష్టం లేదు. కాని 1986 జనవరిలో బకురోజులపాటు ముసురువేసి కుంభవృష్టిగా కురిసిన అకాలవాన కోసిన మొలకెత్తిన పైరును తెప్పలు తేల్చేసింది!

ఈరోజు (16 తేదీ) నెల్లూరు ప్రాంతం తుఫాను తాకిడితో తల్లడిల్లిపోయి వుండవలసింది. గురువారం మధ్యాహ్నం నుండి అర్ధరాత్రి వరకు ఒంగోలుకు తూర్పుగా కేంద్రీకృతమైన వాయుగుండం శుక్రవారం వుదయం నెల్లూరు తీరాన్ని దాటవచ్చునని ఆకాశవాణి అరగంటకోకసారి హెచ్చరించింది; కలెక్టరు ఇన్ ఛార్జిగా వున్న జాయింటు కలెక్టరు ముందు జాగ్రత్త చర్యగా 21 అధికార బృందాలను జిల్లా నలుమూలలకు పంపివేశారు కూడా. కాని తుఫాను హఠాత్తుగా బుద్ధి మార్చుకొని వుత్తరంగా పయనించి బాపట్ల వద్ద తీరం దాటిపోయింది. నెల్లూరులో శుక్రవారం వుదయం వర్షంగాని, గాలిగాని ఏమీలేదు. సూర్యుడుమాత్రం దాగుడుమూతలాడుతున్నారు!

Thank God!

వర్షము : పైర్లు

గురువారం రాత్రి నెల్లూరులో రెండు అంగుళాల (68.4 మి.మి.) వర్షం కురిసింది. కాని రోడ్లు ప్రక్క గుంటల్లో కూడా నీళ్లు కనపడటం లేదు!

ఈ సంవత్సరం 70 శాతం విస్తీర్ణంలో మొలగొలుకు వరి సాగు జరిగాయని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ వాసుదేవరెడ్డిగారి అంచనా. మెట్ట తాలూకాలలో మాత్రం జరగవలసినంత జరగలేదట. ఐ. ఆర్. 20కి రైతాంగం ఆయత్తమవుతున్నదట.

ఈ సంవత్సరం ఖరీఫ్‌లో నువ్వుసాగు విస్తీర్ణం తగ్గి, వేరుసెనగ విస్తీర్ణం పెరిగిందట. వర్జీనియా పొగాకునార్లు ప్రారంభమయ్యాయట. మిరపసాగు కూడా మొదలైందనివారు చెప్పారు. మొత్తానికి ఈ సంవత్సరం నెల్లూరు వ్యవసాయశాఖ ఆశాజనకంగా, సంతృప్తిగా, సంతోషంగా వున్నట్లు కనపడుతుంది ఇది ప్రారంభమే గదా!

డిసిసి బదలీలో రాజకీయ పోరు

నెల్లూరు జిల్లా సహకారశాఖాధికారి శ్రీ నరసింహారెడ్డి బదలీ జిల్లాలోని తెలుగుదేశం లోని రెండువర్గాల ప్రతిష్ఠా సమస్యగా పరిణమించింది. కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డితో వివాదానికి దిగడనే కినుకతో రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిసిసి నుండి తరుము బదలీచేయించారట.

మామూలు పరిస్థితులలో అయితే దీనికి అంతగా ప్రాధాన్యత వుండేదికాదు; కాని మంత్రి జాతకం కూడా మహర్దశలో నడుస్తున్న రోజులుగదా ఇవి. రామనారాయణరెడ్డి ప్రభుత్వంలోంచి తప్పుకున్నాక బలి అగిపోయింది ... జిల్లానుంచి పెద్దరికం ఆయన చేతుల్లోకి వచ్చాక దిక్కులేకపోయాడు డిసిసి. రామనారాయణరెడ్డి నేడు ముఖ్యమంత్రినే శరణు పొందారట; ఆయన ఆశీర్వాదము లభించినట్లుంది. ఎంతో పట్టుదలతో జరిగిన ఈ బదలీ ఆగిపోతే రెవిన్యూ మంత్రికి తల తీసేసినంత అవమానం. అందువల్ల ఆయన పట్టుదలలో విక్రమార్కుడి వలె పోరాడుతున్నారు.

అధికారుల బదలీలతో క్యాబినెట్ మంత్రుల ప్రతిష్ఠ ముడిపడడం ఎంత హాస్యాస్పదమైన విషయమన్నది తెలుగు దేశంలో చూడండి; అసలు తమమాట వినని అధికారులను బదలీతో తప్ప మరేరకంగానూ దారికితెచ్చుకోలేని నిస్సహాయతతో మంత్రులు, రాజకీయవాదులు పడిపోవడం దురదృష్టకరం గదా?

కలెక్టర్ ఇంకా సెలవులోనే వున్నారు!

జిల్లా కలెక్టర్ శ్రీమతి లక్ష్మీ పార్థసారధి భాస్కర్ ఇంకా సెలవులో వున్నారు. ఇప్పటికి రెండుసార్లు పొడిగింపబడింది ఆమె సెలవు! ముఖ్యమంత్రి పర్యటన పూర్తికాగానే వెళ్ళారు. ఇప్పటికీ తిరిగిరాలేదు.

ఆమె ఇంతకాలం తిరిగిరాకపోవడానికి కారణం వ్యక్తిగత కారణాలు కాక, రాజకీయ పత్రికలు కట్టుకథలు అల్లుతున్నాయి. రెవిన్యూమంత్రి, ముఖ్యమంత్రి మధ్య మనస్పర్థలు తారాస్థాయిలో వున్న ఈ సమయంలో కలెక్టర్ ఉద్యోగం కత్తిమీద సాము వంటిది. ఈ రాజకీయ సంక్షోభంలో చిక్కుకపోవడం ఇష్టంలేకనే ఆమె నెల్లూరుకు రాకుండా కాలయాపన చేస్తున్నారని వదంతి. బహుశా ఎప్పటికీ రాకపోవచ్చుకూడా!

రెవిన్యూమంత్రి ఆగ్రహంతో రాజకీయాల్లో కేంద్రమంత్రి ప్రవేశపెడుతున్నారు అంటే!

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మగతలో వున్నారా?

జిల్లా తెలుగుదేశం పార్టీలో ఇంత సంక్షోభం జరుగుతుంటే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే అయినా తమ బలము పెరుగుతుందని చూడటంలేదేమి! వీరు మగతలో వున్నారా? లేక మగతవం తోపించిందా అని ప్రశ్నిస్తున్నారొక పాత కాంగ్రెస్ అభిమాని.

తెలుగుదేశం పార్టీ మున్నెన్నడూ ఎరుగనంతటి కల్లోలంలో పడిపోయింది. ఆ పార్టీవాదులు రెండు శిబిరాలుగా చీలి ఒకరిపై ఒకరు కత్తులు దూస్తున్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రంతటివాడు ఈ రొంపిలో కూరుకుపోతున్నారు. ఒకరిమీద ఒకరు శత్రువులవలె తిట్లు, శాపనార్థాలు పెట్టుకుంటున్నారు: నువ్వెక్కడింత తిన్నావంటే నువ్వెక్కడింత తిన్నావని ఒకరి బ్రతుకులొకరు బయటపెట్టుకుంటున్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలమీద కాంగ్రెస్ పార్టీని ప్రజలలో పెంచడానికి, తెలుగుదేశాన్ని బలహీనపరచడానికి ఈ పరిస్థితిని వాడుకోవలసిన బాధ్యత లేదా అన్నది ఆ అభిమాని ప్రశ్న. నిజమే! తెలుగుదేశం వాదుల నిజస్వరూపాన్ని బట్టబయలుచేసి, ప్రజలలో కాంగ్రెస్‌పట్ల సానుభూతి పెంచుకోవడానికి ఇంతకంటే మించిన తరుణం వుండదు కనీసం తెలుగుదేశం అవినీతి కథలనైనా ప్రచారం బట్టడానికి ఈ అవకాశాన్ని వాడుకోవచ్చు. చెన్నారెడ్డి హయాంలో స్వల్ప విషయాలకే అప్పటి ప్రతిపక్షాలు ఎన్ని ధర్నాలు జరిపింది, ఎంత ఆందోళన రేపింది మనకింకా గుర్తే: వాటితో వీటిని పోల్చవచ్చును. ప్రతిపక్షాలని పిలవడానికే మనస్కొప్పడంలేదు.

డిసిసి కూడా నిర్వీర్యం కావడం కాంగ్రెస్‌పార్టీ దౌర్భాగ్యం కాదంటారా?

శుష్క ప్రియాలు - శూన్యహస్తాలు

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల విషయంలో రైతును దెబ్బకొట్టింది ... వివిధ విధానాలద్వారా రైతు నడ్డి విరగగొట్టింది.

సహకార సంఘాలను సింగిల్ విండో లుగా మార్చడం ... రైతాంగానికి స్వర్గంతెచ్చి చేతికిచ్చామని ఎన్టీఆర్ ప్రగల్భాలు పల్కారు. వడ్డీ మాఫీ తాను అస్సలు పరంగా ప్రచారంచేసుకున్నారు అప్పులకింద అనగానే రైతు వాటిని ముందు వచ్చిలాభాలలో సర్దగొట్టారు. కాని ఈనా ఆదరణకు వచ్చేసరికి రైతు లకు కుప్ప ప్రియాలు చెప్పి శూన్య హస్తాలు మిగిల్చారు.

ప్రభుత్వం వడ్డీమాఫీ ఉత్తర్వులైతే జారీచేసిందికాని, రద్దుచేసిన వడ్డీ మొత్తాలను బ్యాంకులకు చెల్లించలేదు దానితో బ్యాంకులవారు తమకు రావలసిపోయిన ఆ మేరకు వడ్డీ లెక్కలు చూసి గుంజుకు వాడుకుంటున్నారు. అదంతా కడితేగాని చెల్లించవ్ అప్పు ఇవ్వమని తేల్చిచెప్పారు.

సహకారసంఘాధ్యక్షులు అడిగితే ఏ రైతూ అప్పుడు వడ్డీ తిరిగి కట్టడు. పైగా అది రద్దవుతుందనే ఆశతో తల తాకట్టు పెట్టి తెచ్చి, పాత అప్పులన్నీ పరిష్కారం చేసుకున్నారు చాలామంది. వారందరి పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా వుంది ఒకవట్టు మొలగొలుకు నారు వేసేసమయం: చేతిలో ఏరైతు దగ్గరా చిల్లిగవ్వలేదు; సొసైటీల నుంచి అప్పులు ఎప్పుడు వస్తాయో, అసలు వస్తాయో రావో తెలియని అయోమయ పరిస్థితి.


అందరూపోయి, సొసైటీ అధ్యక్షుల గొంతు పట్టుకుంటున్నారు; ఓట్లకోసం వెతుక్కుంటూ వస్తిరే, అప్పులు చేసి తెచ్చిస్తే ఏట్లాఅని నిలదీస్తున్నారు. పాపం వారిని చూస్తే జాలి కల్గుతోంది.

వడ్డీ రద్దు చేయమని ఏ రైతు ఎన్టీఆర్‌ను అడిగాడు? ప్రచారానికి అవసరమైతే రైతుకు అప్పు పుట్టకుండా చేసే యాతనలు ఎవరు పెట్టమన్నారు? ప్రభుత్వం దగ్గర అప్పటికిప్పుడు వడ్డీ మొత్తాలు చెల్లించే స్తోమత లేకుంటే, బ్యాంకు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి ఏదో ఒక సదుపాయం కల్పించడం బాధ్యతకాదా? తాము చేసిన తప్పులకు రైతులను బలి చేసి, ఏమీ పట్టనట్లు కూర్చోవడం ధర్మమా?

మరొక వారం పదిరోజులలో ఏదో ఒక రూపేణా రైతులకు ఋణవితరణ జరుగకుంటే, తాము సొసైటీ అధ్యక్ష పదవులకు రాజీనామాలు చేయడంతప్ప గత్యంతరంలేదని వాణిజ్య బ్యాంకుల ఆర్థిక సహాయంతో నడిచే సింగిల్ విండో సహకారసంఘ అధ్యక్షులసంఘం అధ్యక్షుడు శ్రీ పోతల వెంకటకృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ పి. కోదండరామయ్య ప్రకటిస్తున్నారు. అప్పు అడిగే రైతులందరినీ తెచ్చి కలెక్టరాఫీసు ఎదుట నిలబెట్టి ధర్నాలు జరుపుతామని హెచ్చరిస్తున్నారు.

—తరువాత 7 వ పేజీలో

వేదగిరి కాలని-నెల్లూరు



మధ్యతరగతి కుటుంబీకుల కొరకు రూపొందిన

కాలనీ వేదగిరి కాలనీ

1) ప్లాటు ఖరీదు రు. 6500.00 మాత్రమే

2) రు. 500.00 లు చెల్లించి వెంటనే రిజర్వు చేసుకొనండి.

3) వాయిదాల పద్ధతిలో ఇల్లు పొందవచ్చును.

—: వివరములకు :

జె. ఎల్. నారాయణ అండ్ కంపెని

14/291, ఊర్వశి కాంప్లెక్స్, కావలిపేట, నెల్లూరు-524 001 ఫోన్ : 6729

బంపర్ డిస్కౌంట్ రూ. 400/-
లియోనార్డ్ రెఫ్రిజిరేటర్

రూ. 550/- లు ముందు చెల్లించి

ఫ్రిజ్ మీ స్వంతం చేసుకోండి !

— వివరములకు :—

M/s. సమ్‌థింగ్ స్పెషల్

పినాకిని సూపర్ మార్కెట్

ట్రంకురోడ్డు-నెల్లూరు ఫోన్ : 7405

మిగతా సైకం సులభ వాయిదాలలో చెల్లించండి !

టి.విలు, మిక్సీలు, వాషింగ్ మెషిన్లు మొదలగునవి సులభ వాయిదాలలో లభించును.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ గొరవ)

దొంతలి కేసులో ముద్దాయిలకు బెయిల్

దొంతలి గ్రామంలో హరిజనుల, వెనుకబడిన తరగతుల వారిపై అత్యాచారం జరిపి, ఒకర్ని దంపారన్న కేసులో నిందితులకు జిల్లా సెషన్సు జడ్జి శ్రీ రంగారావు 15 తేది బెయిల్ మంజూరు చేశారు. ఈ సంఘటన జరిగింది ఆగస్టు 27 తేదిన. క్రింది కోర్టులలో ఈ నిందితులకు మొదట బెయిల్ నిరాకరించారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా పిపి శ్రీ కె. వి. రమణయ్య, ముద్దాయిల తరఫున న్యాయవాదులు శ్రీ వి వి. రమణారెడ్డి, శ్రీ ఎ.టి.ఆర్.రత్నాకర్ వాదించారు.

వరకట్నం హత్య కేసు త్రోసివేత

నెల్లూరు మూలాపేటలో ఒక పెళ్ళయిన యువతిని ఆమె భర్త, అత్తమామలు చిత్రహింసలు పెట్టి చంపారన్న కేసును నెల్లూరు సెషన్ జడ్జి విచారించి, నేరం రుజువు కాలేదని భావిస్తూ, కేసు త్రోసివేశారు. చాలినంత కట్నం తేలేదన్న కోపంతో కృష్ణగిరి గోవిందుసింగ్, తన భార్యను చిత్రహింసలు పెట్టాడని, అతనికి తల్లిదండ్రులు సహకరించారని, వివరకు ఆమెను కిరోసిన్ పోసి 85 అక్టోబరు 10 తేది చంపేశారని పోలీసు కేసు పెట్టింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. శేషాచలం, ముద్దాయి తరఫున ఎస్. రంగనాథం వాదించారు.

ఆర్టీఓ ఆఫీసుపై ఎసిబి దాడి

అవినీతి నిరోధక శాఖాధికారులు మొన్న 14 తేది నెల్లూరు ఆర్టీఓ ఆఫీసుపై దాడిచేశారు. మామూలుగా ఎసిబి వారు ఎవరో ఒక అధికారిని వలలోవేయడానికి దాడులు జరపడం సహజం; కానీ ఇక్కడ ఆఫీసు మొత్తాన్ని ఎరగా ఎంచుకున్నారు.

వీరు పోయేసరికి, సిబ్బంది అందరి తలెన మామూళ్ళు జప్తుకుని ఒక అటెండరు తన టేబుల్లో భ్రద్రపరుస్తున్నాడట. అతడ్ని పట్టుకున్నారు. ఆఫీసు ఎదురుగా వ్యాపారం సాగించే బ్రోకర్లందర్నీ పోరా పేశారు.

[illegible] ఒక్క ఆర్టీఓ ఆఫీసే కాదు; జిల్లా ట్రెజరీ, కమర్షియల్, సేల్సు టాక్సు కార్యాలయాలు, తాలూకాఫీసువంటి వాటిపైకూడా ఎసిబి దాడులు జరపగల్గితే, ఎంతో బాగుంటుంది!

ఆటోలకు మీటర్లు

ఆటోలల్లో జనాలు మందినికూడా ఎక్కిస్తున్నారు. అంతమందిని ఎక్కిస్తే ప్రయాణీకులకు అసౌకర్యం; అది తట్టు విరుద్ధంకూడా. అంతమందిని ఎక్కించకుంటే తమకు గిట్టదంటారు ఆటో డ్రైవర్లు.

ఆ మధ్య నాలుగురోజులు టి. పి. ఒ. ఆటోలను కాస్త అదుపులో పెట్టారు; ముగ్గురుకంటే ఎక్కువమందిని ఎక్కించకుండా తగ్గించుకున్నారు. ఇప్పుడు డ్రైవరుకు రెండుపైపులా ఎక్కించుకున్నా అడిగేవాడులేడు!

ఎప్పటికి జరిగింది, కష్ట నష్టాలు తేకుండా ఆటోలకు మీటర్లు ఎందుకు ప్రవేశపెట్టకూడదు? ఎస్ పి. గారు ఆలోచించి, మీటర్ల పద్ధతిని అమలు జరిపించ గలిగితే బాగుంటుంది.

వికలాంగులకు దేగా విరాళం

జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి ప్రతిఏటా ఒక్క నెలజీతం వికలాంగుల సంక్షేమానికి వ్యయంచేయాలని నిర్ణయించుకున్నారు. ఏదైనా సంస్థ ముందుకువస్తే దానికి ఆయన ఈ 2750 రూపాయలు విరాళం ఇస్తారట.

మిగిలిన 11 నెలల జీతంకూడా ఏదైనా మంచి కార్యానికి వెచ్చించాలనే తలంపు వుంది నారసింహారెడ్డిగారికి! చిత్తశుద్ధి, నిజాయితీ గల్గిన సంఘసేవాతత్పరులు ఆయన్ను మెప్పించి, ఒప్పించ గల్గితే మంచి మొత్తమే లభిస్తుంది.

ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డికూడా తన మొత్తం జీతాన్ని మండల కార్యాలయ భవనంలో గార్డెనింగ్‌కు వెచ్చిస్తున్నారు. ఆర్థిక స్తోమత కల్గిన ఎమ్మెల్యేలు, మండలాధ్యక్షులు వీరి ఆదర్శాన్ని పాటించగల్గితే బాగుంటుంది.

గుండెపోటు

రాపూరు మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డికి తీవ్రమైన గుండెపోటువచ్చి మద్రాసు అపోలోలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదదశ దాటినట్లు తెలుస్తున్నది. ఆదినారాయణరెడ్డి పరిపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తున్నాము.

బ్రహ్మదేవుడు గుండెలను మరీ అసిద్ధంగా తయారు చేస్తున్నాడు. ఆయన కొందరును రద్దుకేసి, గట్టి గుండెలను అమర్చగల సమర్థుడైన మరొకరెవరికైనా కాంట్రాక్టు ఇవ్వడం బాగుంటుంది!

SCOOTER FOR SALE

LML VESPA 150 NV

స్కూటరు అమ్మకమునకు కలదు

కావలసినవారు సంప్రదించండి

డా॥ యం. పెంచలరెడ్డి

16/726, శంకరాగ్రహారం

నెల్లూరు-1 ఫోన్ : 4405

అడ్వర్టయిజర్లకు మంచి అవకాశం

ట్రంకురోడ్డు, రాఘవ విహార్ లాడ్జి పైన బిగించియున్న విలక్షణమైన అడ్వర్టయిజ్‌మెంటు బోర్డుతో అడ్వర్టైజుమెంటు ఇవ్వదలచినవారు సాయంత్రం 4 గం॥ నుండి 7 గం॥ లోపల సంప్రదించండి.

నిర్మల అడ్వర్టైజర్స్

ట్రంకురోడ్డు-నెల్లూరు ఫోన్ నం, 4796

ఐ ఒ బి పోటీలు

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ స్వర్ణోత్సవం సందర్భంగా 18 తేది నెల్లూరులో స్కూలు పిల్లలకు పెయింటింగ్, క్విజ్; మహిళలకు ముగ్గులు, ఇతర పోటీలు నిర్వహిస్తున్నారు. వి ఆర్ కాలేజిలో ఉదయం 9 గంటలకు జరిగే ఈ పోటీలలో గెలుపొందేవారికి మంచి బహుమతులు వుంటాయి. వివరాలకు నెల్లూరు బ్రాంచి మేనేజరు శ్రీ ఎ. జె ప్రసాద్‌ను సంప్రదించండి!

బిజెపి సభలు

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు 18, 19 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నాయి. రాష్ట్ర నాయకులంతా వస్తున్నారు.

హరికథలు

నెల్లూరులో త్యాగరాజ స్వర్ణోత్సవాలను శాశ్వతీకరించిన సంగీతప్రియుడు స్వర్గీయ శ్రీపతితండిరారాధ్యుల సాంబమూర్తి స్మారకంగా కళామందిర్ సంస్థ 25 నుండి 31 తేది వరకు నెల్లూరు వేణుగోపాలస్వామి దేవాలయంలో హరికథలు నిర్వహిస్తున్నది.

వికలాంగుల సభ

జిల్లాలోని వికలాంగుల సమస్యలు చర్చించడానికి 18 తేది ఆంధ్రసభలో ఒక సమావేశం ఏర్పాటుచేశారు.

మరణం

పియూరువాసి, పూర్తికాలపు కార్యకర్త, సౌజన్యశీలి, మనతో లు ప్రాంతంలో కాంగ్రెస్‌కు కొండంత అండ అయిన శ్రీ మన్నెమాల రాధాకృష్ణారెడ్డి (58) 13 తేది రాత్రి గుండెపోటుతో క్షణాలలో కన్నుమూశారు. రాధాకృష్ణారెడ్డి ఆ నిమిషం వరకు ఆరోగ్యంగా వుండినారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

ఆయన మృతదేహంపై గునుపాటి రామచంద్రారెడ్డిగారు కాంగ్రెస్ జెండా కప్పగా, అంత్యక్రియలలో మాజీ టి. ఓ. ఛైర్మన్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, జిల్లాకాంగ్రెస్ కోశాధికారి శ్రీ జె కె రెడ్డి, మాజీ ఎం. ఎల్ ఎ. శ్రీ సి వి శేషారెడ్డి వగైరా ముఖ్యులంతా పాల్గొన్నారు రాధాకృష్ణారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి.

సిటీ షుట్టం

కలిగిరి కిజాఖాన్‌పేట	17.50 అ
సర్వేపల్లి	6 25 అ.
నెల్లూరు చెరువు	15.50 అ.

ఏట్లో నీళ్ళులేవు

నెల్లూరు బజారు

మొలగొలుకు	1950.00
జ ఆర్. 20	1850.00
సన్నాలు	1500.00

మొలగొలుకు బియ్యం చిల్లరగా కిలో రూ 4.25 అట! ఇతర నిత్య జీవితావసర వస్తువుల ధరలూ మండిపోతున్నాయి.

మార్కెట్ స్థలం

(మొదటిపేజీ గొరవ)

మంత్రిగారు పునాదిరాయి కూడా వేశారు. అయితే అది ఊరికి దూరంగా వుందనే సాకుతో ఈ మార్కెట్‌కు ఎవరుపెట్టారట. [illegible] దూరంగా వుందనే విమర్శలకు జాతీస్తుందని వాదించినా విన్పించుకోలేదట.

మొత్తమ్మీద ఈ చట్టబద్ధమైన భూఆక్రమణ మాత్రం ఘోరము, దారుణమైన విషయం. తెలుగుదేశం వారుఅనరే, నిస్సిగ్గుగా దోపిడీకి సిద్ధపడుతున్నారు; ప్రతిపక్షాలు దీన్ని నివారించడానికి ప్రయత్నం చేయడం లేదేమి? ప్రజల సొత్తును పెరుక్కుని తింటుంటే కనీసం అడగాలన్న స్పృహ కూడా వీరితో కల్గడం లేదేమి? కాంగ్రెస్ పార్టీ జిల్లాలో అంత నిర్వీర్యమైపోయిందా? లేక దీనిని అధ్యక్షుడికి ప్రభుత్వాన్ని విమర్శించే ధైర్యం, ఆక్రమాలను నిరోధించే సాహసం లేవా? బిజెపి, కమ్యూనిస్టాది ప్రతిపక్షాలకు కళ్ళు పొరలుగమ్మివున్నాయా?

* * *

ఈ స్థలం ఆక్రమణ యత్నం నిజమైతే అత్యంత దారుణమైన విషయమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ అధికార దుర్వినియోగానికి కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక అవధి అంటూ లేకుండా వ్యవహరిస్తున్నదని; ప్రతి నెల్లూరు పౌరుడూ ఈ దుర్మార్గ భూ ఆక్రమణ యత్నాన్ని ప్రతిఘటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ★

SREE VENKATESWARA BOOK CENTRE

Wikas వికాస్

NELLORE

హెచ్చరిక

అందరలన యావన్మందికి తెలియజేయునది యేమనగా నేను 1976వ సంవత్సరము నుండి "వికాస్" Wikas పేరు గల ట్రేడు మార్కుతో నోటుపుస్తకములు తయారుచేసి అమ్ముచున్నాను పై ట్రేడు మార్కు రిజిస్ట్రేషన్ కూడా చేయబడినది. కొంతమంది అదే పేరుతో డూప్లికేటు నోటుపుస్తకము తయారుచేసి అమ్ముతున్నట్లు తెలియవచ్చింది. అట్లుచేసిన ఎడల నేను వారిమీద జరుగు తగు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

ఐనమునమెల్లూరు నాగవరలక్ష్మి

ప్రొ॥ శ్రీ వెంకటేశ్వర బుక్ సెంటర్

17/378 దండువారివీధి-నెల్లూరు.

కావలి ప్రి. డి. ము. కోర్టుతో O. S. No. 361/87

కావలి మునిసిపాలిటి రిప్రజెంటెడ్ బై కమీషనరు -వాది

చిత్తూరు కనకయ్య -ప్రతివాది

డోర్ నం. 8-3-2 కావలి

ప్రతివాది అనుకారికి

ఈ నంబరున వాది ప్రతివాదిపై దావా దాఖలు చేసుకొన్నందున ప్రతివాదికి నోటీసు నిమిత్తం 23-10-87 తేదికి వాయిదా వేయబడివున్నది. కనుక యిందువిషయమై ప్రతివాదికి గల అక్షేపణలు ఆరోజు పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల తరోక్షముందు ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

-పై జానకిరామయ్య
వాది అడ్వొకేటు



ఉత్తరక్రియలు

28-10-87 తేది బుధవారం

నిలుపు

29-10-87 తేది గురువారం

తిరుగేపు

పియూరులోని మా స్వగృహమున

జరుగుతాయి.

మా కెంతో ప్రియమైన వ్యక్తి

మా అభ్యున్నతికి అహరహం

శ్రమించిన వ్యక్తి

మన్నెమాల రాధాకృష్ణారెడ్డి

13-10-1987 తేది మంగళవారం

స్వర్గస్థులైనారు. ఆయన పవిత్రాత్మకు

శ్రద్ధాంజలి ఘటిస్తూ, అశ్రుతర్పణం

అర్పిస్తున్నాము.

కుమారులు : మన్నెమాల నిరంజన్‌రెడ్డి, సాయిమోహన్‌రెడ్డి.

కోడలు : మన్నెమాల శైలజ భార్య : మన్నెమాల సరస్వతమ్మ

అల్లుడు : పులిమి వెంకటరెడ్డి కుమార్తె : పులిమి లలితమ్మ

చిన్నాయన : మన్నెమాల సుందరరామిరెడ్డి

అన్న : మన్నెమాల రామచంద్రారెడ్డి వారి కుటుంబసభ్యులు

తమ్ముడు : మన్నెమాల వెంకటస్వామిరెడ్డి వారి కుటుంబసభ్యులు

35%
గొప్ప తగ్గింపు
భాటీ భాండారు

కావుపిడి వెల్లారు.
(ఆంధ్రా బాటా ఎదురు)

దీపావళి పండుగ సందర్భమున భాటి వస్త్రములపై రూ. 1/- కి 35% రిబేటు వేది 15.9.87 నుండి 24.10.87 వరకు యివ్వబడును.

గమనిక: వెల్లారు అర్బన్ లో గవర్నమెంటు దారిలో ఉమామహేశ్వరి కిరాణా భాండారు అని ఒక్కటేవుని గమనించగోరుచున్నాము

-మేనేజరు

In the Court of the IV Addl. District Munsif Nellore.

I A 1245/87

O S 927/87

Chalia Krishnaiah and others -Petitioners/ Plaintiffs

Gandavarapu Rajavardhana Reddy and others Respondents/ Defendents

పై వంపవన ఇరుపక్షాల వారలకు వీటిని విమిత్తము కోర్టువారు 12-10-87 తేదీన ఉత్తర్వు చేసియున్నారు. పిటిషనర్లు శేషమాంపురం, మరియు గొల్లపాళెం గ్రామస్థుల తరపున దావాలో కనపరచిన ABCD కాల్వ (అయ్యవార్లకాల్వ)ను పూర్వంవలె ప్రతివాదులపై ఐంజక్షన్ పుత్తడ్డు కోరి దావా వేసియున్నారు. వీరు కాలువ విషయమై అనక్షి వున్నవారు తేది 21-10-87 న పైకోర్టులో వగడు 10-30 గంటలకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనియెడల ఏకపక్షముగ కేసు విచారించి తీర్మానింపబడును.

వాయిదా తేది 21-10-87

-ఎస్. శ్రీనివాసులురెడ్డి
వాది తరపు అడ్వొకేటు

నెల్లూరుజిల్లా బలిజ సేవా సంఘం



సంతాప సందేశం

వాస్తుశాస్త్రవేత్త గృహ నిర్మాతల్లో సిద్ధహస్తుడు పెద్ద వేద్దిగా స్థిరపడింతో నెల్లూరు జిల్లా నాలుగుదెరగులలో తెలుగు మాట్లాడే కుటుంబాలలో ఆయన శిష్యులు లక్షలకు పైగా వున్నారు.

బొల్లా వెంకటరమణయ్య మేస్త్రీగారు వృద్ధాప్యంతో దివంగతులైనందున వారి ఆత్మకు శాంతి చేకూర్చడానికి దైవ ప్రార్థనలు వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేయుచున్నాము

ఇట్లు మీ
వీరబ్రహ్మం మునిసుబ్రహ్మణ్యం వాయలు
అధ్యక్షులు

కొత్తిరెడ్డిపల్లి

నమగమనం

గాస్తాదుగారి ఇంటికెళ్ళండి
వింటుంటే గుండె కరిగిపోద్ది
బొమ్మలాంటి మీద్దుగుమ్మ విప్పుంపాటి
పాట వెనకు వేరు నభగమనమమ!

రూగిచేసి మాయమంత్రాలు రాసి
బుట్టగింది పెట్ట బుకిపేసి
తిసిపోని చట్టలోకాన్ని చిప్పల్లో
పాకిపెట్టలేవి పకుపులెరా!

గవర్నమెంటుమాస్తా గమనిస్తూనుంది
కట్టమూనుకొని కాంగ్రెసోళ్ళు
ఆడిగెదిక్కులేదు ఆ చుట్టుపక్కల్లో
విశరమైకమనిషి ఒకరూలేరు!

ఇదొక ఆంటువ్యాధి యీవ్యాధియెలాపాప
సోకకుండ పైకి ప్రాకకుండ
చెయ్యకపోతేరాదు చెరిపోద్ది లేకమ్ము
మూధనమ్మకాల్తో మొనపొయ్యి

కారణమెవరో యింతలి
భోరాటికిదిన వచ్చిగూడాలెవరో
దానికి దండన ముళ్ళమ
పూరకపడితేస్తే యింక భవయోగంలా

ఆర్టీసి బస్సు

ఆదాదాదాపాయ్యి ఆర్టీసిబస్సుల్లో
ఎక్కకండి దొంగలేరబట్ట
కవ్వుదాళ్ళతిప్ప కత్తెరోళ్ళెపాప
బస్సునిండ దొంగజతవండి!

మధ్యరాత్రాయ్యో మద్రాసుబస్టాండ్లో దిగితే దిగితే నండెండ్గుమంది
కుంచేసి దాల్లో పాదప్రతమ్మంది!
తెళ్ళిబట్ట కొంత రొట్టముంది!

ఆత్రయప్తే కనిని ఆర్టిస్టే నేయాయ్
కారక్రమ ఎవరు తీరక్రమ
వక్కుకేంది. పాకవర్యాలు, గద్దాల
యిడవేమ యివ్వుతెట్టెయను!

ఎవరదొరలు దొంగతెవరు యీకాలంలో
ప్రభుత్వ రామారావు పాలనంలా
తర్పుతీమకోండి వరశాల కాసంచి
పారెయండి పోస్టా పంపెయండి!

ఎన్ని

కదనితేకపోతె పైపైశుగొరగారు
ఎవరు తెళ్ళకెయరు ఎంతతోడ్డి
తోక యాడిశాల్లా రూళ్ళంతో ముళ్ళం
తక్కుగాడు దాన్ని తరదారు!

ఎట్ట ప్రార్థుతోక ఏదేదిద్రాస్తారు
పత్రికోళ్ళు వాని పాల్సివేరు.
ఎన్నిరెడ్డి తాను యింకాన్న పైకొస్తె
ఎవరేదెమోర్డి ఏల రర్థ!

సింగరాయకొండ పెల్లి

ఆరగురువిపుప్ప ఆమ్మాయి శకరేళ
అందగాడు వరుడు చందమామ.
పాయనమ్మ వరణ తప్పేను మద్రాపు
ఇంతి ఆరిగిపోర్డి తిరిదేంది!

జిల్లావార్తలు

(5 వ పేజీ కొరవ)

తపాల ఇ. డి.
సిబ్బంది లబోదిబో

ఎన్నిసార్లు చెప్పినాగాని తపాల ఎక్స్ట్రా డిపార్ట్మెంట్ (ఇ. డి) సిబ్బంది గోడు ఎవరూ పట్టించుకునేటట్లు లేరు. ఎంతకాలమైనా వీరి సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లే వున్నాయి. తపాలాశాఖలో కేవలం మొత్తమ్మీద గ్రామప్రాంతాలలో పనిచేసే ఇ. డి. ఉద్యోగులు సుమారు మూడు వ్వర ఆకలమందివున్నారు. వీరి వేతనం 270నుండి 420 రూపాయల దాకావుంటుంది; ఈ కేతన తమకు రెండుపూటలా తిండికే సరిపోవడం లేదని వీరు వాపోతున్నారు; తమను ఈ వెట్టిదారినుంచి విముక్తిచేసి డిపార్ట్మెంట్లో "ఎ" గ్రూపు ఉద్యోగులుగా పరిగణించాలని మొన్నమధ్య రాపూరులో జరిగిన ఇ. డి ఉద్యోగుల నేషనల్ యూనియన్ రాష్ట్రశాఖ ప్రాంతీయ సమావేశంలో కోరారు. ఇ. డి వారికి ప్రభుత్వం పెన్షన్కూడా మంజూరు చెయ్యలేదని యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ భూపాల్ రెడ్డి ఆవేదన చెందారు.

ట్రిగుంట కాలేజి

ట్రిగుంటలో జూనియర్ కళాశాల భవనానికి ఇటీవల రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి శంకుస్థాపన చేశారు; 1982 లో మంజూరైన కాలేజి ఇరు; ఇంతకాలం విద్యార్థులకు తరగతులు ప్రైవేటు మూడవ ప్రభుత్వ కేటాయించిన కార్యనిర్వాహక ఇంజనీరు వెంకటసుబ్బయ్య ప్రభుత్వము

అరవయ్యేళ్ళవయస్సులో సమస్యల సాలెగూట్లో చిక్కిన తెలుగు సినిమా తిరిగి ప్రజాభిమానం సాధిస్తుందా?

తెలుగు సినీప్రపంచం ఇప్పుడు స్లంప్ సెన్సేషన్ చేసుకోలేక్క గిలగిలలాడుతూంది: కొట్టుమిట్టాడుతూంది. దిక్కు తోచని స్థితిలో తల్లడిల్లిపోతుంది.

అసలు స్లంప్ ఎందుకొచ్చింది. సినిమాలను తకతప్పించిగా రూపొందించడం పోవడంవల్లనే! తకతప్పిందిగా అంటే! మంచి కథతో.

ఒకసినిమా సక్సెస్‌గాని ఫెయిల్యూర్‌గాని చాలావరకు అంటే 80 శాతం వరకూ కథమీదనే ఆధారపడివుంటుంది. మంచికథ వుంటేనే మిగతా హంగామా అన్నీ రాణించేది.

బ్రహ్మాండమైన సెట్టింగులు, భారీ తారాగణం, కోట్లాది రూపాయల ఖర్చు, విదేశాల్లో షూటింగులు, భయంకర్మమైన ఆకాశాన్నంటే కటౌట్లు, పత్రికల్లో పేజీ మొత్తాలు, ఫుల్‌పైజ్ ప్రకటనలు.... వెరసి ఇవేవీ ఒక చిత్రం స్థాయిని పెంచలేవు. చిత్రానికి అసలు వసంతండేది కథకోనే!

ఫలానాసినిమా చూశావా అని ఎవరైనా అడిగితే చూశాను అంటాం. వెంటనే "ఎట్లావుంది?" అనే ప్రశ్న వస్తుంది. ఎట్లావుంది అంటే ఏమిటి? దీనికి మనం ఏంచెప్పాలి? సెట్టింగుల గురించా? తల్లి నటి గురించా? పాడుగదా? కథచెప్పాలి. కథవింటే సినిమా బాగావుందోలేదో తెలిసిపోతుంది. ఆ తర్వాత పాటలగురించి, నటీనటుల నటనగురించి కొంచెం చెప్పుకుంటాం. మహా అయితే ఆడవాళ్ళు హీరోయిన్ చీరెలగురించి, మగవాళ్ళు హీరో స్టైలింగులగురించి చివరగా చెప్పుకుంటారేమో!

కొన్ని పాతసినిమాలు ఈనాటికీ ఎన్నిసార్లు రిలీజైనా హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడుస్తుండటానికి కారణం వాటి కథాబలం; తర్వాత నటనాపటిమ.

అయితే అప్పుడప్పుడు ఒక నిర్మాత అన్నట్టుగా: కేవలం కథమీదమాత్రమే ఆధారపడితే ఫస్ట్ రిలీజ్‌లో బాగానే పోతుంది; కాని అది సెకండ్ రిలీజ్‌లకు కూడా పనికిరావు అంటారాయన. భారీ సెట్టింగులతో, తారాగణంతో మంచి "టెక్నిక్" చూపితేనే సినిమా మళ్ళీ మళ్ళీ రిలీజ్ చెయ్యడానికి పనికొస్తుంది అంటారు. కేవలం కథకోసమే అయితే

జంధ్యాల భారతి

ఏ సినిమా మళ్ళీ మళ్ళీ ఎవరూ చూడరు అనేది ఆయనవాదం. ఈ వాదనలో కొంతనిజం లేకపోలేదు. కాని కథాబలానికి ఇతర హంగామాలు జోడించాలి. అదిలేనిదే మిగతా ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరే!

ఇక అసలువిషయానికొస్తే మన సినిమాలకు కథలు ఎందుకు దొరకడంలేదు అనేది సినీజీవులను వేధిస్తున్న ప్రశ్న.

అన్నిరకాల కథలూ సెల్యులాయిడ్ మీద అందంగా మలచడానికి పనికిరావు. నటీనటుల ఒకస్థాయికి వచ్చాక వారికోసమే కథలు అల్లాలి. దీన్నే "ఇమేజ్" అంటున్నాము. ఈ ఇమేజ్‌కి అనుగుణంగానే కథలుండాలట; లేకపోతే "అభిమానులు" పూరుకోరు అని దర్శకనిర్మాతల గోల; ఇట్లా ఇమేజ్‌కోసం రూపొందించే సినిమాలనే "ఫార్ములా" సినిమాలంటారు.

"ఇమేజ్" తో "ఫార్ములా" కలిస్తే ఏర్పడేవి "కమర్షియల్" చిత్రాలు అని చెప్పుకోవచ్చు. ఈ ఇమేజ్ + ఫార్ములా = కమర్షియల్ సినిమా అనే ఈక్వేషన్ నుండి బయటపడటానికి ఇటు ప్రేక్షకులుగాని, అటు దర్శక నిర్మాతలు గాని పట్టుబట్టి సిద్ధపడితే తప్ప సరికొత్తగా, సరిగా చిత్రాలు వస్తాయి; సందేహం లేదు. కాని దాని గేమానసలు ఇప్పట్లో కనబడదు లేదు. ప్రస్తుతం ఏర్పడిన స్లంప్‌కు ఇదే కారణం.

రెండోరకం ఆర్ట్ చిత్రాలు. వీటినే ఆఫ్ బీట్ సినిమాలంటున్నారు. "ఆఫ్ బీట్" అంటే అందరూ నడిచేదారి. అదే ఫార్ములాదారి. ఈ దారిలోగాక కొత్త దారిలో నడవడమే "ఆఫ్ బీట్" అన్నీ ఆఫ్ బీట్ సినిమాలూ ఆర్ట్ సినిమాలు కాకపోయినా, సినీవిమర్శకులతో అట్లాగే వ్యవహరిస్తున్నారు. ఆర్ట్ సినిమాలకు విజయావకాశాలు తక్కువ.

అన్ని దశాబ్దాలు నిర్మాణంలో తెలుగు సినిమాలకు కథలకొరత తీవ్రంగా ఏర్పడింది. తెలుగులోరకరకాల రచనలున్నాయి పురాణగ్రంథాలు మొదలు సాంఘిక నవలల వరకు ఎన్నో వైవిధ్యంగల సాహిత్యకులున్నాయి. వీటిని తెరపై చూడుకోవచ్చు కదా అని కొందరి సందేహం, సలహా కూడా!

ఎక్కడా కథ దొరక్కపోతే హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, చివరకు పోలిష్ సినిమాలనుకూడా రీమేక్ చేస్తున్నారు. ఎందుకూ అంటే ఆ భాషలో అవి సక్సెస్ అయినాయని సమాధానమిస్తారు. ఒక భాషలో విజయవంతం అయినంతమాత్రాన మరొక భాషలో కూడా కావాలనిలేదు అది వేరే విషయం. కానీ అసలు తెలుగులో డైరెక్ట్‌గా కథలు ఎందుకులేవు అనేదే పెద్ద ప్రశ్న.

తెలుగువాళ్ళకంత భావదారిద్ర్యమా? భాషాదారిద్ర్యమా? తెలుగు రచయితలకు పనరేదా? మనసినిమాలకు మనం కథలు రాసుకోలేమా? మన రచయితలు కొరవా?

పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్న ముఖ్యంగా నవలలైనా వెలువడుతున్న తరుణం ఇది. వీటినేసినిమాలుగా తియ్యవచ్చుకదా అని ప్రశ్నిస్తారు కొందరు. చాలావరకూ అదే జరుగుతున్నది. ఆ నవలాచిత్రాలుకూడా చాలావరకూ పరాజయం పొందుతున్నాయి. సినీనటులకు లాగానే నవలల్లో పాత్రలకుకూడా ముందే ఒక ఇమేజ్ ఏర్పడిపోతుంది. అవి పాఠకుల మనసుల్లోనే ముద్రపడతాయి! ఈ పాత్ర చిత్రీకరణలో దర్శకుడు ఏమైనా పొరపాటు చేస్తే నవలాభిమానులు విరుచుకు

—కొరవ 11వ పేజీలో



'దొంగరాముడు'లో రాధ, బాలకృష్ణ

పేర్లకుకూడా కరువొచ్చిపడింది!

ఇటీవల శరవేగంతో చిత్రాలు తయారవడంవల్ల చిత్రాల పేర్లకూ కరవు ఏర్పడింది. సాంఘిక చిత్రాలకు సైతం "శ్రీనివాస కళ్యాణం, భారతంలో అర్జునుడు, కలియుగంలో కర్ణుడు, కృష్ణలీల, అగ్నిపుత్రుడు, అల్లరి పాండవులు, త్రిమూర్తులు, శంఖారావం, మువ్వగోపాలుడు, కురుక్షేత్రం, అరణ్యకాండ, భార్గవరాముడు" లాంటి పౌరాణిక పేర్లు పెట్టక తప్పలేదు. 'కుటుంబం' పేరుతో లోగడ కలవారి కుటుంబం, ఒకే కుటుంబం, రైతు కుటుంబం, సంసారకుటుంబం, బంగారు కుటుంబం, విచిత్ర కుటుంబం, ఉమ్మడి కుటుంబం" .... 'మనసులు' అందేలా "మల్లెల మనసులు, పసిడి మనసులు, సిందు మనసులు, పాల మనసులు తేనెమనసులు, కన్నె మనసులు, మంచిమనసులు, మూగమనసులు" ...."ప్రేమ' తో ప్రేమపగ, ప్రేమాభిషేకం, ప్రేమబంధాలు, ప్రేమసామ్రాజ్యం, ప్రేమసాగరం, ప్రేమ పిచ్చోళ్ళు' ప్రేమ సంకెళ్ళు ప్రేమమూర్తులు, ప్రేమక్షేత్రం ప్రేమ సింహాసనం, ప్రేమనాటకం, ప్రేమమందిరం, ప్రేమ తరంగాలు, ప్రేమదేవిన పెళ్ళి, ప్రేమబంధం, ప్రేమనగర్, ప్రేమలు పెళ్ళిళ్ళు, ప్రేమకానుక, ప్రేమసామ్రాట్, ప్రేమలో ప్రమాదం, ప్రేమలేఖలు, లేఖలు ప్రేమసామ్రాజ్యం".... ఇట్లా రాను రానూపోతే పెద్దలిస్టు తయారవుతుంది. "సంసారం" పేరుతో ఇదివరకు రెండు చిత్రాలు తయారయ్యాయి. ఇప్పుడు అదే పేరుతో మరోచిత్రం తయారవుతున్నది. అలాగే "అడవిరాముడు" పేరుతో ఇంకో చిత్రం తయారు కాబోతూంది. మొత్తం మీద సినిమా పేర్లకు విపరీతమైన కరువు వచ్చేసింది. కొత్త నిర్మాతలు కొందరికి తమ చిత్రానికి ఏంపేరు పెట్టాలో ఇంకా తెలిసిరావడంలేదు. ఉగ్రం ఉగ్రుడు

సినిమా విశేషాలు

కొట్టుకుంటున్నారు ఫైవ్‌స్టార్ హోటల్లో కూర్చొని. ఇక ప్రేక్షకుల పరిస్థితి ఎలా ఉందంటే- ఇన్ని టైటిల్స్‌లో ఎన్నని గుర్తుంచుకోగలరు. ఇటీవల "ప్రేమసామ్రాట్" అనే చిత్రం విడుదలైతే- అది పాత చిత్రమేనని అనుకున్నారట కొందరు ప్రేక్షకులు. ఒక నిర్మాత తన చిత్రానికి "ఇంద్రధనస్సు" అని పేరు పెట్టాడు. ఎందుకా పేరు పెట్టారని ఒక కొంటెగాడు అడిగితే, "ఏదో ఒక పేరు పెట్టాలి గనుక ఆ పేరు పెట్టాము అన్నారట ఒకరోజు డైలాగ్‌లో మాత్రం 'ఇంద్రధనుస్సు' అని హీరోయిన్‌చేత అనిపిస్తారు దీనిబట్టి కొందరు నిర్మాతలు ఏదో కథకు అతుక్కు పెట్టే పేర్లకు ఏ విధమైన సంబంధం ఉండదని తెలుసుకోవచ్చు. అందుచేత, ప్రేక్షకులు టైటిల్ గురించి ఆలోచించకుండా చిత్రాలను చూడాలన్నమాట. చూసిన తర్వాత అది కొత్తదో పాతదో, తర్జన భర్జనలు పడవచ్చు.

రిజిస్టర్ చేయబడిన కొన్ని చిత్రాల పేర్లు

విష్ణుచిత్రవారి "ఆదిశక్తి మళ్ళీ అవతరించింది", సాయిరాం క్రియేషన్స్ "ఆఖరి పోరాటం", ఆర్. కె. అసోసియేట్స్ "అడవిరాముడు", శ్రీ వెంకట మహలక్ష్మీ విజయదుర్గా ఫిలిమ్స్ "అమ్మ కావాలో అయ్యా కావాలో", వర్మిణా ఫిలిమ్స్ "అర్జున ధర్మయుద్ధం", శ్రీ అన్నపూర్ణా మూవీమేకర్స్ "అపూర్వ సహోదరులు", లక్ష్మీనక్షత్ర ఫిలిమ్స్ "దశ దొంగ", వద్దు శ్రీ సాయి ఫిలిమ్స్ "బ్రహ్మచారి" కౌసల్యా పిక్చర్స్ "దలారీ మొగుడు-దాదాపు పెళ్ళాం", శ్రీ హోలయా మూవీస్ "దైవబలం", జననీ పిక్చర్స్ "ధర్మదేవత తప్పు తెరువు", వర్మిణా ఫిలిమ్స్ "ధర్మయుద్ధం", సంతోషి మాతా ఫిలిమ్స్ "ద్రోహి", విజయదుర్గా సినీ ప్రొడక్షన్స్ "గోపాలరావుగారి అమ్మాయి" ఎస్. యు. కంబైన్స్ "హృదయం గెలి", శ్రీ వెంకటేశ్వరా మూవీస్ "ఇన్స్‌పెక్టర్ ప్రతాప్‌కుమార్", రాజలక్ష్మి మూవీస్

—కొరవ 11వ పేజీలో

అభిమానులపట్ల గోపాలరెడ్డి ఆదరణ

భార్గవ్ ఆర్ట్స్ అధినేత ఎస్. గోపాలరెడ్డి చక్కని నిర్మాతగానేకాక సహృదయుడుగానూ అచిరకాలంలోనే పేరు సంపాదించుకున్నారు. ఇటీవల మద్రాసులో వైభవోపేతంగా జరిగిన "మువ్వగోపాలుడు" వేడుకల్లో పాల్గొనడానికి విజయవాడనుంచి 'డిస్కోకింగ్' బాలకృష్ణ అభిమాన సంఘాలవారు దాదాపు 67 మంది బయలుదేరివచ్చిన ప్రైవేట్ బస్సును మద్రాసు ఎగ్మోర్ పోలీస్ స్టేషన్ వద్ద ఆర్. టి. ఓ. ఆపి, సీజ్ చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే గోపాలరెడ్డి ఆ ప్రాంతానికి వెళ్ళి, ఆ అభిమానులను విడిపించి వారందరికీ ఒక కళ్యాణ మండపంలో విడిది ఏర్పాటు చేశారు. అంతే కాదు, ఆ అభిమానులు తిరుగు ప్రయాణానికి మూడువేల రూపాయలదాకా వెచ్చించారట. లేకపోతే ఆ అభిమానులగతి ఏమయ్యేదో!

అభిమానులంటే తనకెంతో గౌరవమని కొందరు ఉత్త కబుర్లు చెప్తారు. అభిమానులు తమ కార్యాలయానికి వస్తే ఎంత తక్కువగా పలకరించువారో మనం అని చూస్తారు మరికొందరు. కానీ, అభిమానుల ఇక్కట్లను గుర్తించి, వారిని ఇంతగా ఆదుకున్న నిర్మాత గోపాలరెడ్డి ఒక్కరే కనిపిస్తారు. అందుకే ఆయన బహుముఖ ప్రశంసలందుకుంటున్నారు.

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 9వ చిత్రం షూటింగ్ అక్టోబర్ 9న ప్రారంభమైంది. నాగార్జున సరసన రజని హీరోయిన్. కోడి రామకృష్ణ డైరెక్టరు. డిసెంబర్ 25కి షూటింగ్ పూర్తవుతుంది.

మరో సెన్సారీ సుని చిత్రం "కృష్ణగారి అబ్బాయి"

నాయుడుపేట వాస్తవ్యులు కె. ఎల్

మద్రాసు సినిమా వార్తలు

రౌడరి సముద్రాల మూవీస్ పతాకంలో నిర్మిస్తుంటే చిత్రంలో టైటిల్‌పాత్రాభినయం చేస్తారు మొన్నటే సినీరంగ ప్రవేశం చేసిన రమేష్. ఆతని సరసన సీత. గౌతమి హీరోయిన్లు. ఇంకా కోట శ్రీనివాసరావు గొల్లపూడి వై. శ. మహేంద్ర, శ్రీలక్ష్మి కూడా ఉంటారు. సిరివెన్నెల: డి. వి. రెడ్డి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సముద్రాల వెంకటరావు. నిర్మాతలు: సముద్రాల రామ [illegible], దర్శకత్వం: వి.

—కొరవ 11వ పేజీలో

పినాకినీతీరం

(6 వ పేజీ తరువాయి)

రెడ్డిగారిని పంజాబ్‌లో అధికారం. ఏ పి వల్ల నంతటిపట్ల చాలా అన్యాయంగా ప్రవర్తించారనిది అది! ముఖ్యమంత్రిత్వం తీసుకొనే మహామంత్రి పలుకుబడిని అధికారాన్ని తలాయించినవారు ఏ. సి ఒకవిధంగా చెప్పాలనివస్తే ఏ సీ ముందు మంత్రిత్వం చాలాచిన్నది!

మరి అప్పుడు శ్రీనివాసులురెడ్డిగారి సంగతే? ముఖ్య మంత్రి రాజీనామా ఇచ్చి వైదొలగమని చెప్పలేదనేది మన పొయిస్తే, ఆత్మాభిమానం గల మనిషి ఒక్కక్షణం మంత్రిగా కొనసాగరానికి వీలులేనంతగా అవమానించేగారు ముఖ్య మంత్రి. శ్రీనివాసులురెడ్డి కూడా ముఖ్య మంత్రితో తాడోపేడో తేల్చుకోలేకున్న వాతావరణాన్ని పత్రికల ద్వారా కల్పించారు. మంత్రిత్వానికి రాజీనామాయిచ్చి ఒక వీరుడుగా బయటపడబోతున్నాడని పించారు. అఖరుకు ఆయన కొండంత రాగం తీసి తుమ్మెటెదెలో అపేశారు. అవమానాలు ఆత్మకేగాని దేహానికి కాద న్నట్లుగా దిగజారిపోయారు. ఎన్ని అవ మానాలైనా మంత్రిత్వానికి సమానం కావనుకున్నారేమో వున్నట్లుండి ముఖ్య మంత్రితో కాళ్ళబేరానికి వచ్చేశారు శ్రీనివాసులురెడ్డి. ముఖ్యమంత్రిత్వం తనకు అక్కరలేదన్నారు; రామనామ సంకీర్తనంతో కీ వి తా న్ని తరింపచేసుకుంటా నన్నారు. రామారావుగారు దేశాటనకు పోయి ముఖ్యమంత్రిత్వం ఖాళీఅయితే దానికి ఆయన ఎవరిపేరు చెప్పమంటే వారిపేరు చెప్తానన్నారు; కొడుకులైనా, అల్లుళ్ళయినా తనకేమీ అక్షేపణ లేదన్నారు. ఆ విధంగా ఇప్పుడే హామీ పత్రం వ్రాసిస్తానన్నారు. ఏ దే దు తిర్మానంగు తిరా ఆ ను రామారావు కుటుంబాలకే రామచున్నా పుంచగల వన్నారు.

ఆయనకు, ఈయనకు వున్న తేడా ఇది. ఆయనకు పదవికంటే ఆత్మాభి మానము, వ్యక్తిత్వము ప్రధానమైనాయి. ఈయనకు పదవు ప్రతిష్టలకంటే పదవే ముఖ్యమైంది. శ్రీనివాసులురెడ్డిగారికే ఇప్పటికి పోయింది పరువు ప్రతిష్టలు; రేపోమాపో పోబోయేది పదవికూడా. అఖ రుకు మిగలబోయేది వుత్త శ్రీనివాసులు రెడ్డి! ఇట్లా జరగాలనేది నా అభిలాష గాదు; కాని జరగబోయేది అంతేనని పిస్తుంది!

నాయకుడెవరు?

శ్రీనివాసులురెడ్డిగారిని మంత్రిగా కొన సాగిస్తారో లేదో, లేక ఆయనే రాజీనామా యిచ్చి వైదొలగుతారో వూహించలేకు న్నాము. ఐహుశా వూరకపెట్టి తరమాల నేది ముఖ్యమంత్రి వుద్దేశ్యంగా వుంద వచ్చు; ఆయన తరిమితే కొంత 'రామ దండు'తో పోవాలనేది శ్రీనివాసులురెడ్డి వుద్దేశ్యంగా వుంటుందేమో చెప్పలేము. కాని రామారావును కాదని పోవడానికి శ్రీనివాసులురెడ్డికి అంత గుండె వుందని అనుకోగలమా? అ ధి కా రం లేకుండా బ్రతకగలమనే ఆత్మవిశ్వాసం, ఆత్మ స్థైర్యం ఆయనకువున్నాయా?వుంటే కాం గ్రెస్‌నుండే పోయివుండరు. ఇప్పుడూ ఆయనలు సహజమనస్తత్వానికివిరుద్ధంగా జరగదానికి లేదు- అనివార్యమైతే తప్ప!

సిగ్గువిడిచిహైదరాబాదుకుపోయి పార్టీ పునఃప్రవేశానికి ముఖ్యమంత్రికి దర ఖాస్తు దాఖలు చేసుకున్నా, వల్లభరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారికి జంతవరకు ప్రవేశం మంజూరు చేయబడలేదు శ్రీనివాసులురెడ్డి తంపృత్తమైన చంద్రశేఖరరెడ్డిని చేర్చ కోవటం చేర్చుకోకపోవటం ఆధారపడి వుంటుందేమో? చంద్రశేఖరరెడ్డిని చేర్చ కోవాలనే నా కోర్కె. ఎందుకంటారా- చంద్రశేఖరరెడ్డి తనపు ప్రతిష్ట, సిగ్గు అన్నీ అన్నీ ఏనాడో వదలిపెట్టేశారు. ఈ నాడు మళ్లీ ఆయన చేరినా కొత్తగా పోతో యేదేమీ లేదు! కాని నీతులు నియమాలు, ఆదర్శాలు వల్లవేసే ప్రబోధించే రాజర్షి రామారావుగారు పార్టీనుండి తొలగించిన మనిషిని మళ్ళీ ఎట్లా చేర్చుకుంటారు? జిల్లాలో ఇద్దరిని బహిష్కరించి అందులో ఒకరిని మాత్రం ఎట్లా తీసుకుంటారు? పార్టీ పెట్టిన తర్వాత పోటీచేసిన మొదటి 1983 ఎన్నికలోనే కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరింపబడిన వారికి తె లు గు దే శం టిక్కెట్లు ఇచ్చి నీతితప్పిన రామారావుకు ఇదొకలెక్కా అంటారా?- నిజమే!

ఈ వ్యవహారంలో నాకు అర్థంకాని విషయం గంగాధరంగారిని ఎం దు కు తొలగించారు? ఆయన్ను తిరిగి చేర్చుకో వలసిందిగా శ్రీనివాసులురెడ్డిగారు ఎం దుకు పట్టుబట్టారు? తానేకాకుండా గంగా ధరానికి పునఃప్రవేశ భాగ్యం కల్పించవల సిందిగా శ్రీనివాసులురెడ్డిగారు తన పత్రి కలో చేతకూడా ప్రత్యేకంగా ఎందుకు చెప్పించారు? ఆయనపట్ల శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికున్న ప్రత్యేక అభిమాన అనురాగ అనుబంధ అ న క్తు లే మి టి? చంద్రశేఖరరెడ్డిగారికి గూడూరు డివి జన్‌లో కొంత పలుకుబడి వుంది; అందు వల్ల ఆయన సహాయసహకారాలు తనకు కావాలి పైగా సోదరుల మధ్య విభేదాలు మంచిదికాదు. అందువల్ల ఆయన్ను చేర్చు కోమని కోరడంలో అర్థముంది. కాని గంగాధరంగారి సంగతి అట్లాకాదుగదా!

అసంగతి పోనీండి, నల్లపరెడ్డిను, అనంవారిని దూరం చేసుకొంటే జిల్లా తెలుగుదేశం నాయకత్వానికి ఎ ం తె వ రు న్నా రు? ముఖ్యమంత్రి తన ప్రత్యామ్నాయపు ఏర్పాటును దృష్టిలో పెట్టుకొని శ్రీనివాసులురెడ్డి వ్యవహారాన్ని తెగిందాకా లాగదలచారా? రామనారా యణరెడ్డినే మళ్ళీ ప్రోత్సహిస్తారా? లేగా నారసింహారెడ్డి- రమేష్‌రెడ్డిగార్లను కలిపి నాయకత్వాన్ని సృష్టిస్తారా? అది కాకుంటే కొత్తవారి నెవరినైనా తీసుకొని వచ్చి అకస్మాత్ పట్టాభిషేకం చేస్తారా? అటువంటి వ్యక్తి కొంపదీసి కాం గ్రెస్‌లో నుండి వలసపోయేవాడుగా వుంటాడుగదా? ఇవన్నీ కాకుంటే రెండవ మంత్రిత్వాన్ని సృష్టించి శ్రీనివాసులు రెడ్డిని జిల్లాలో 'నంబర్ టు' చేస్తారా?

ఈ ప్రశ్నలకు సమాధానం ఇప్పు డప్పుడే దొరకదు!

(సంతకం)

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

టౌను బస్సుల భాగ్యం మాకు కలగదా?

నెల్లూరు టౌనులోని ఎ. సి. నగర్, బాలాజీనగర్ ప్రాంతాలకు టౌనుబస్సులు రావడంలేదు. టౌనులో ఆర్టీసి సర్వీసులు ప్రవేశపెట్టినా మా పరిస్థితి ఒక్కటే వుంది. ఎ. సి. నగర్, బాలాజీనగర్‌లలో జనాభా ఈ మధ్య బాగా పెరిగిపోయింది. ప్రతి రోజూ కొన్ని వందలమంది విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర పనులమీద వెళ్ళ వలసినవారు టౌనులోని అన్ని ప్రాంతాలకు వెళ్ళవలసివుంది టౌను బస్సు లేదు. మా ప్రాంతీయులు ఆటో రిక్షాలను ఆశ్రయించవలసి వస్తోంది. ఇటు గాంధీ బొమ్మ దగ్గరకుగానీ పోవాల్సివస్తోంది. పిల్లలు, వృద్ధులు ఇంత దూరాభారం భరించలేకున్నారు. అయ్యా! టౌను బస్సులు మా ప్రాంతానికి తప్పించి మాకు ప్రయాణసౌకర్యం కలిగించండి మహా ప్రభో!

నెల్లూరు ఎస్. రామారావు

వప్పాలవీధి వాటర్ ట్యాంకు భూతం!

వప్పాలవీధిలోని వాటర్‌ట్యాంకు పసి పిల్లలను బలిగొనే రాక్షసివలె వుంది. ఎంతోకాలం కిందట కట్టిన ఈ వాటర్ ట్యాంకుకు తుదిమెరుగుల పనిమాత్రం ఇప్పటికి పూ ర్తి కా లే దు. ముఖ్యమైన వాల్వుగుంట ళ్లా బు ల ను పూడ్చలేదు. వీధినపోయే చిన్నపిల్లకాయలు దానిమీద కూర్చుని ఊగడం, దూకడం చేస్తు న్నారు. వెంటనే క్లాబులను పూడ్చకపోతే త్వరలో ఎవరినో బలితీసుకుంటుంది. ట్యాంకునుండి నీరు స ర ఫ రా చే సే సిమెంటు పైపులు ఇప్పటికే ఎన్నోసార్లు పగిలిపోయాయి. ట్యాంకునుండి రెడ్డి గుంటకోద్దుకు వేసినపైపు తరి రోజులుగా లీకు అవుతున్నది, దాన్ని ఎవరూ పట్టిం చుకోవడంలేదు. ట్యాంకుకు సంబంధిం చిన మరమ్మతులను వెంటనేచేపట్టాలి.

నెల్లూరు -వి. వి. సుబ్బరాయుడు

క్రాఫ్ట్-ఆర్ట్ టీచర్లకు సూచన

రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ. ఆర్. టి. నెం 182 విద్యాశాఖ (పరీక్షలు) తేది 12-2-87 ప్రకారం ఆర్ట్ క్రాఫ్ట్ టీచ ర్లకు ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్ నిర్వహణకోసం సిలబస్, నమూనా ప్రశ్నా పత్రాలు విడుదలచేసింది, విద్యామనో విజ్ఞానశాస్త్రం,పాఠశాల నిర్వహణ, సాధా రణ బోధనాపద్ధతులలో పరీక్షలుంటాయి. ఇందుకోసం టి. టి. ఇ. లో శిక్షణ పొందినవారికి తప్ప ఇతర కొన్ని పుస్తకాలు, గైడ్లు ఉపయోగపడలేకపోవచ్చు. కనుకనే విశదంగా వాటిలోని ఇతర పుస్త కాలు చదవవచ్చు. ఈ పరీక్షలకోసం ఏపిల్ టీచర్లకే నెల్లూరు ప్రభుత్వ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పొందినవారికి కొన్ని నోట్సు చదివితేచాలు. విశేషమేర ప్రత్యేకంగా పుస్తకాలు ప్రింట్ చేయించడం ఉపాధ్యాయ సంఘాలకు కష్టమేమీ కాదని నా అభిప్రాయం. విద్యా మనోవిజ్ఞానశాస్త్రం పాఠశాల నిర్వహణలపై కొన్ని పుస్తకాలమాత్రం ట్రంకురోడ్డు లోని కొన్ని బుక్‌షాపుల్లో దొరుకుతాయి.

కోవూరు -వెంకటసుబ్బయ్య క్రాఫ్టుటీచరు

జిల్లా రాజకీయాలు

(2 వ పేజీ తరువాయి)

చనో, లేక అంబోతుల పోట్లాటలో లేగ దూడిస్తే కాళ్ళ విరుగుతాయేమోనన్న భయమో తెలియదు

రామనారాయణరెడ్డి, దుర్గా ప్రసాద్ పంటి వారికిమాత్రం శ్రీనివాసులురెడ్డి పతనమైపోవాలనే ఆశ కొండంతవుంది. అది జరగడం లేదే అన్న బాధకూడా వుంది. ఒక రాజధాని విలేఖరితో (రామ నారాయణ నెల్లూరు విలేఖరులను కల వడు, మాట్లాడడు,అంటరానివారిని చూసి నట్లు తప్పించుకుని పోతాడు) ఇదే అన్నా డట. "మేము నలుగురు ఎమ్మెల్యేలం కలిసి యుద్ధం చేస్తేనే శ్రీనివాసులురెడ్డికి ఏమీ జరగలేదే, మీరు వ్రాసే వ్రాతలకు ఏమో జరిగిపోతుందని భ్ర మ ప డు తున్నారు; ఆయనకేమీ జరగదు, దిగడు. పార్టీలో క్రిందకు దిగజారడు" అని వ్యాఖ్యానించాడట.

ఇంత నిస్పృహ, నిరాశ, నిర్వేదం వున్నవారు వేదాంతానికైతే పనికోతారు కాని రాజకీయాలలో ఎట్లా ఐమడగల రండి?

• శ్రద్ధాంజలి •

జననం: 1892  మరణం: 1984

ప్రముఖ ఖద్దరుధారిస్వాఅందరిచేత మంచి అనిపించుకొన్నవ్యక్తినిమ్మపటి నిర్మొగమాటి దామేగుంట సర్పంచ్‌గా మునసబుగా. MPCS ప్రెసిడెంట్‌గా ప్రజలకు ఎనలేని సేవచేసిన ప్రేమమూర్తి

దాసు అయ్యన్నశెట్టిగారు

స్వర్గస్థులై 17-10-87 తేదికి 3 సంవత్సరాలైనది. వారి తృతీయ వర్థంతి సందర్భంలో మా శ్రద్ధాంజలి.

దాసు సుబ్బరామయ్య కుమారుడు	సరోజనమ్మ కోడలు
ఇండ్ల వనమ్మ కుమార్తె	ఇండ్ల వెంకయ్య అల్లుడు

మరియు మనుమలు, మనుమరాండ్రు

కొత్త ఇల్లు అమ్మకం

నెల్లూరు మంటపాల వీధిలో శ్రీ రాఘవేంద్రస్వామి మందిరం ఎదురుగా వున్న సందులో శ్రీ జటమల్‌గారి ఇంటి ప్రక్కన 14/67 మిద్దె యిల్లు 1982 సం॥లో కట్టినది. విస్తీర్ణం సుమారు 88 అంకణాలు మిద్దె యిల్లు కట్టుబడి 25 అంకణాలు ఖాళీస్థలం 14 అంకణాలు, ఇద్దరు కాని ముగ్గురు కాని కొనుటకు అనుకూలంగా వున్నది. వివరాలకు: ఇంటిలో వున్నవారిని సంప్రదించండి

WANTED

(To be Posted at Naidupet or Nellore)

(1) Chief Accountant:
Experience : 5 years or above
(Retired Government servants preferred)

(2) Accountants:
Commerce Graduates with or without experience. Knowledge of Computers is an added advantage.

Apply immediately with complete biodata to:

Data Management Corpn.
14/452, TRUNK ROAD - NELLORE-524 001

సాక్రమూట్

కుమారుడి అరంగేట్రంకోసం ఆర్భాటాలతో దడబడలు సృష్టించాడు కృష్ణ-

ఎగ్రశేణి హీరో గా ఉండుతున్న కృష్ణ కుమారుడు రమేష్‌బాబు మొట్ట మొదటి సారిగా (ప్రధాన పాత్రలో) పరిచయం చేస్తూ నిర్మించిన "సాక్రమూట్" చిత్రంద్వారా పరిచయం కొత్త హీరో వచ్చి తెరకు పరిచయమయ్యాడు దీంతో సైతింగు హీరోల వరుసలో మరో అందమైన హీరో చేరిపోయాడు.

కొంతమంది ఏ చిత్ర నిర్మాతం ఇవ్వరులు. కొంతమంది పెద్ద హీరోల కొడుకులు తమ తండ్రుల పోలికలతో హీరోలుగా పరిచయమవుతున్నారు. ఈ నిర్మాత, ఈ హీరోలవారి అభ్యుదయం ఆశాపథంలో నిలిపిందని మరో ఉదాహరణం వర్తమానకాలం.

చిత్రసీమలో కొత్తదనం కావలసింది. కొత్తమనుషుల దర్శకత్వంలో మంచి పాత్రలు కొత్త హీరోలకు కుదిరి వారి పాత్రలకో కొత్తదనం చూపడం ఇంకా ఎంతో అవసరమనుకుంటాం! కాని ఇందులో విచిత్రంగా చూపబోతున్న మూస పద్ధతిలో మునిగితేలకుండా ఉండటమే ఆశ్చర్యాన్ని సహనంతో తన వైపు వంచుకున్న ప్రేమ సాక్రమూట్ మాత్రమే.

హిందీ "బేతాబ్" చిత్రాన్ని ఆధారంగా చూపుకొని ఈ చిత్రాన్ని నిర్మించారు. పట్టు బ్యాకారభారతిలో వివిధ హంగులుమీర వదిలిన చిత్రమిది సాంకేతిక స్థాయి తగ్గకుండా హిందీ చిత్రాన్ని మించి భారీయెత్తున రూపొందించారు.

కథనంగొస్తే చెప్పుకోవలసింది ఏం తక్కువ లేదు. భానుప్రకాష్ (నూతన ప్రసాద్) భీతిభూషణరావు(రంగనాథ్) దుష్టచతుష్టయం రాజ్యలక్ష్మి (శారద) భర్త బలైపోతారు. రాజ్యలక్ష్మి తన కుమారుడు సాక్రమూట్ (రమేష్‌బాబు)తో ఆశ్రయం వల్లో జీవిస్తుంటుంది. సాక్రమూట్, పాగరుబోతు గుర్రాలు లాగడిస్తుంటూ, విన్నను ఎదుర్కొంటూ, సందుజాతకొని పొగరుబట్టిన గుర్రాలను లొంగదీసే సాహసక్రియాల్లో సాక్రమూట్, ఎవరంకారం ఉట్టిపడే ఉమ్మాయిని సహనంతో తన వైపు వంచుకున్న ప్రేమ సాక్రమూట్ మాత్రమే.

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ప్రత్యేక దృశ్యాల్లో ప్రియురాలితో వృత్యాలు, డ్యూయట్లు, ఇక హీరో అనే వారు వీరోచితంగా కనిపించాలి కాబట్టి, పొగరుబోతు గుర్రాల మచ్చికచేసే తర్ఫీదు చొప్పించి సాహసోపేతమైన వైదాన్ని కనుపరిచారు ఇవన్నీ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ.

రమేష్ బాబు కోసం తీసిన యీ చిత్రంలో, దర్శకుడు వి. మధుసూదనరావు ప్రత్యేక శ్రద్ధకో రమేష్‌బాబును అన్ని కోణాల్లో రాణింపజేశారు. దర్శనిలాగే ఎ. యస్. ఆర్ స్వామిగూడా రమేష్‌బాబుపై శ్రద్ధవుంచి తన ఫోటోగ్రఫీతో ఎతని అందరందాలను తిప్పి చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ.

రమేష్‌బాబు ఆకారంలో అందముంది. వాచకంలో స్పష్టతవుంది. నటనలో పొమ్మర్యంవుంది. పైటింగులు, డాన్సుల్లో చురుకుదనంవుంది. ఇది అతనికి తొలి చిత్రమే అయినా ఎంతో అనుభవమున్న నటుడిలా కనిపించాడు. ప్రథమ ప్రయత్నంలోనే తన ఉజ్వల భవిష్యత్తుకు సుస్థిరమైన పునాది నిర్మించుకున్నాడు.

ఈ చిత్రంలో హిందీనటి సోనమ్‌ను గూడా కథానాయకురాలిగా ఎంపిక చేశారు. తుమ్మగూడా ఆకాశక్కగా నటించింది రమేష్‌బాబుకు ముఖైన పోటీనివ్వడం ఆకారణంలో తనకు చిక్కుతున్న మూడో తరహా పాత్రలోలాగే ఇదుగోమా తన సహజ ధోరణిలో నటించింది మూడో వ్యక్తి రంగనాథ్, గొడ్డేషు తమ దుష్టపాత్రను తగురీతిలో పొషించారు, పద్మనాభం, మాడాలగం హాస్యంనష్టించే అవకాశం చిక్కలేదు.

పనిచూసి ప్రతిభ సంగీతదర్శకత్వం బాగా తప్పుగా వున్నాయి. సంగీత దర్శకత్వం నిరసించిన మరో అంశం ఐపీల పాటి సంగీతం స్వామి ఫోటోగ్రఫీ చిత్రానికి జీవం పోసింది. ★

గోపాలరెడ్డి ఆచరణ

(3 వ పేజీ కొరవ)

మధుసూదనరావు ఈ చిత్రం పేరు "స్వస్తశ్రీ అబ్బాయి" సమర్పించారు: దర్శకుడు రమణారెడ్డి. కె ఎం. రావు.

రమేష్ నటించిన "సాక్రమూట్"ను చెన్నైలోనూ చాలా బాగా ఆదరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇతనికి కుడి పోలికలు చాలా వున్నాయి. రంగంలోనూ కృష్ణలాగానే ఉంది ఎంచుకే మొదటి కృష్ణకు ఎలాంటిపర్ ప్రేక్షకులకు ఎలిమానాది రమేష్ ఇట్టి చూపగొనగలిగితే, రింతో రమేష్ చుట్టూ చాలామంది విగ్నాతలు గుమిగూడి పై విజయాలు ఒకపోలో మొదలు పెట్టిస్తారు. ఎలాగైనా రమేష్ యొక్క నటనా పరిధిలోనే కథను ఎంపిక చేసుకోవడం మంచిది. ఈ విషయంలో తండ్రి కృష్ణ సలహాలు తీసుకోవడం ఎంతో అవసరం.

అక్కినేని, రమేష్ కలిసి నటించే చిత్రం

కథలో, కథనంలో కొత్తదనం చూపించడం ఇక కలలోని మాట. అందువల్ల అత్యధికప్పుడు కొన్ని స్టంటులేక తప్పుతుంటేను విజయం మిట్టె రాదూ రావు నిర్మించే 14వ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, రమేష్ కలిసి నటిస్తున్నారు ఈ ఇద్దరి నటుల సమ్మేళనం కాస్త అపూర్వమైనదే కాబట్టి కొనుగోలు దారులను ఆకర్షించవచ్చు. హైదరాబాద్ అక్కినూర్ స్టూడియోలో షూటింగ్ జరుగుతుంది దర్శకత్వం: శరత్.

ఇట్లాగే రేపు మరొక వి రామారావు చిత్రంలో కృష్ణనూ, నాగార్జునూ జోడు చేసినా మనం ఆశ్చర్యపోవాల్సిరాదేమో! ఇంకా కొన్ని కాంబినేషన్లు మనం ఊహించుకోవచ్చు. వివరం.

బాలకృష్ణ విరంతీ; చిరంజీవి-నాగార్జున; రమేష్-నాగార్జున; నాగార్జున-వెంకటేష్; రమేష్-వెంకటేష్; బాలకృష్ణ-మెరుపు భాగ్!

★

పేర్లకు కరువొచ్చిందా

(3 వ పేజీ కొరవ)

కిరాయి గూండా", ఎస్. ఆర్. మూవీస్ "మా ఊరి మహిళ", సిరి సాయి చిత్ర "మూడు నేత్రాలు", చిత్రపాఠశాల "త్రికాత్రయి", మురళీ ప్రొడక్షన్స్ (వైజాగ్)లిమిటెడ్ "ప్రేమ పూజారి" పొగమని క్రియేషన్స్ "పెనుతొలుపుగాలి బుల్లెట్", శ్రీ సాయిరాం క్రియేషన్స్ "ప్రేమించి చూడు", ఎస్ ఆర్. మూవీస్ "రైతే రాజు", నరసింహా ఫిల్మ్స్ "శత్రువు", వెంకటేశ్వరా ప్రొడక్షన్స్ "శ్రీవారి కళ్యాణం", శ్రీ క్రాంతి చిత్ర "మిస్టర్ అండ్ మిసెస్ నరసింహుడు" మురుగా కంబైన్స్ "వేదపతి శపథం".

అరవయ్యేళ్లలో

(3 వ పేజీ కొరవ)

పరిశీలన, కాబట్టి నవలా చిత్రాల నిర్మాణం తప్పిపోవడం అరిగా ఈ స్క్రీన్ యుగంలో నవలలు సాగదీసి పిగదీసి, సినిమాలుగా చూపగలం సాధ్యమా ఎవరి తరం?

స్థూలంగా ఇది ఇబ్బందుల్లేకుండా ఉంది.

తెలుగు చిత్రరంగం త్వరలో పట్టి పూర్తి ఇబ్బందులోకొంటుంది. దానికి ఎంతైనా ఈ పెండితెనామీర ఎన్ని వరలు పడ్డాయో! మనిషన్నాక పని మాత్రం పెర్ఫెక్షనిస్టు లేకు ఉండకూడదు! ఈ ప్రశ్నకు జవాబు కొన్నారం ఏమిటి? మేధావులు, విమర్శకులూ అందరూ ఆలోచించాలి.

పద్యాలు—గేయాలు

(4వ పేజీ కొరవ)

ఆదే నా ప్రశ్నేశకు!!
వియోగదారులు
ఏసిగి చేసాకి
కసి'వా, లేక చిన్న
బాకులు విసిరినా
లేకగా తీరదు
ఇంత ఘన చరిత్రతో
నీవెవరినో తెలుపవా
ఘనత వహించిన
విద్యుత్ పరభారాన్ను!!

వర్షించవయ్యా!

-ఆకెళ్ళ రాజ్యలక్ష్మి

★

క్రమం తప్పకుండా
సూర్యభగవానుడు
చంద్రభానుడు
ఉదయిస్తున్నారు
ఖాగమనం పొగిస్తున్నారు.
ఋతుక్రమము
కృష్ణపక్షమిమి
దివ్య వీరక
క్రతీక్షణ చేస్తున్నాయి
వాకి క్రమశిక్షణ
విరహదాలక్ష్యం
మత్స్యకైనాతేవే నీలో
కర్షించడం
మానుకున్నావా
మరచిపోయావా
వావజేవుడా!
కార్తెలు వకాలంలో
కర్తవ్యం గుర్తుచేసినా
కరంపు మెరపు
కవిరాతి కవిమనా
వానకాక
వీరులేక
కోడు తరపక
విడుకాక సాగక
ప్రజానికం
కర్షక లోకం
కాటకం కోట
కటకటలాడ
వీమకుట్టినవట్టున్నా
రవలా, లేకమిగి నీకు
దిగిరావయ్యా
దివినుంచి భువికి
దెంచవే కెమరెంచవే
ధారగా పోరుగా
వర్షించవయ్యా
మహామధావుడా!
జానకెపుడా!



నెల్లూరు సంగతులు

(4 వ పేజీ కొరవ)

మహిళల హాస్టల్

మూడో పేటలో ఒక స్కూలింగ్ ఉమన్స్ హాస్టలును 28 తేదీన ప్రారంభిస్తారు. హాస్టల్ వసతి నిమిత్తాయాలతో ఇది నెలకు 250 రూపాయలు ప్రభుత్వ ఉద్యోగినులు, ఆ పి ఇది. విద్యార్థినులు చేరవచ్చును.

చక్కెర కోటా

దీపావళి పండుగ సందర్భంగా రేషన్ కార్డులున్నవారికి ఒక కిలో చక్కెర అదనంగా ఇస్తారు. ఒకటో పాలాయిల్ కూడా. పనుపుకార్డులకూడా ఈ అదనపు కోటా పుండదు

కళాధారతి

కళాధారతివారు నవంబర్ 8 తేదీ సాయంకాలం, మద్రాసి ఒకర్డు, ఎం. మోహన్ రావుల గాత్రకచ్చేరి, కోట సత్యనారాయణ కొప్పుల్రావులచే జంట్రవాదనం, ఏ గోవర్ధన వయొలిన్ కచ్చేరి, నిర్వహిస్తారట.

సాంబమూర్తి సంతాపం

రామకృష్ణ వాటమండలి అధ్యక్షులు దొడ్ల వరలక్ష్మమ్మ మహిళా గ్రంథాలయంలో జరిపిన ప్రత్యేక సభలో సాంబమూర్తి సంతాపసభ జరిగింది. వర్తమాన పరిపాలనం కార్యక్రమాన్ని శ్రీ అగస్త్యరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షులు రామ్మోహన్ రామకృష్ణారెడ్డి, మరణి వరలింపాలు, గాజేటి రామమూర్తి, రాపిడి వరలక్ష్మి, వైద్యుల శ్రీనివాసులు, ఆలాగే సుబ్బారెడ్డి మొదలైనవారు సాంబమూర్తి మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

వయొలిన్ కచ్చేరి

రసికరంజని గానసభవారు ఇటీల టౌన్‌హాలు రీడింగ్ రూములో ప్రఖ్యాత వయొలిన్ విద్వాంసులు శ్రీ అన్నవరపు రామస్వామి వయొలిన్ కచ్చేరి నిర్వహించారు. సూరు గంటలపాటు వీనుల విందుగా జరిగిన కచ్చేరి సాయంత్రం 6 గంటలకో మొదలై హంసధ్వని రీతిగౌళ ఆకర సిద్ధ సీమంతిని, నౌరుతార్, మొదలైన రాగాలతో శ్రోతలను ఆనంద తరంగాలలను చేసింది. శ్రీ పాన్నవల్లి దుర్గా ప్రసాద్ వయొలిన్ శ్రీ మహదేవ లక్ష్మీ నారాయణరాజు మృదంగంతో రామస్వామిగారికి సహకరించారు.

పద్మశ్రీ ఫిల్మ్ ఫిల్మ్‌ఫేర్ శ్రీ కె. వి. రామారావు ముఖ్యఅతిథి; రసిక రంజని అధ్యక్షుడు డాక్టర్ పి. మధుసూదనశాస్త్రి కార్యదర్శి డాక్టర్ సాయినాథ్ పాల్గొన్నారు.

న్యాయవాదులకు న్యాయం కావాలి!

న్యాయవాదులే న్యాయం కోరుతున్నారు; తమకు రక్షణ కల్పించాలంటున్నారు. పోలీసు లాకప్‌లో న్యాయవాదుల పైకూడా అజమాయిషీ చేస్తున్నారని వారో తున్నారు. విధినిర్వహణలో తమకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు మెమొరాండం ఇవ్వగిరి జిల్లా ప్రజాస్వామ్య న్యాయవాదుల సంఘం సభ్యులు మహాజోతంలో ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరుకు అందజేశారు.

మంచితనంమూర్తీభవించిన మనిషి.
మనుబోలు మండల కాంగ్రెస్ నాయకుడు

మన్నెమాల రాధాకృష్ణారెడ్డి

పెదూరు



13-10-1987 తేది రాత్రి పరమపదించారు.
వారి మృతితో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఒక చురుకైన
కార్యకర్తను కోల్పోయింది; పలుగ్రామాల
పేదలు ఒక ప్రియబాంధవుడ్ని పోగొట్టుకున్నారు!
ఆ మంచి మనిషికి మా జోహార్లు!
వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి!

జె. కె. రెడ్డి
జిల్లా కాంగ్రెస్ కోశాధికారి

ఎస్. వి. శేషారెడ్డి
మాజీ శాసన సభ్యుడు

దేశిరెడ్డి వెంకటరమణారెడ్డి
మనుబోలు మండల కాంగ్రెసు అధ్యక్షుడు
మరియు మనుబోలు సింగిల్ విండో సొసైటి
ప్రెసిడెంటు, మరియు డైరెక్టరు

గునుపాటి రామచంద్రారెడ్డి
మాజీ శాసనమండలి సభ్యులు

వేనకూరు గోపాలకృష్ణారెడ్డి
మాజీ జిల్లాపరిషత్ ఛేర్మన్

ఉప్పలపాటి రామసుబ్బానాయుడు
వైస్‌ప్రెసిడెంటు మనుబోలు సింగిల్‌విండో

పోదారెడ్డి సుందరరామిరెడ్డి
కట్టుపల్లి సింగిల్‌విండో సొసైటి ప్రెసిడెంటు

దానబి భాస్కరరావు
మనుబోలు మండల యూత్‌కాంగ్రెసు ప్రెసిడెంటు

శ్రద్ధాంజలి

నా వియ్యంకుడు

మన్నెమాల రాధాకృష్ణారెడ్డిగారు

(పెదూరు)



13-10-87 తేది స్వర్గస్థులైనారు.

వారు మాకు శాశ్వతంగా దూరమైనా
వారి మంచితనం చిరస్మరణీయం!

వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలిఘటిస్తూ-

పులిం వెంకటకృష్ణారెడ్డి
నెల్లూరు

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001